


# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శనివారం,
డిసెంబరు 2, 2023

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



## రష్యా జనాభాను పెంచడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యం

- ఎనిమిది కంటే ఎక్కువ మంది పిల్లల్ని కనండి
- "మన పూర్వికులు చాలా మంది పిల్లలను కలిగి ఉండేవారు
- వారంతా సాంప్రదాయక వారసత్వాన్ని కాపాడుకున్నారు
- పెద్ద కుటుంబాలను ఏర్పరచడం మనకు ప్రస్తుతం తప్పనిసరి అవసరం
- మన జాతి పునాదులకే గాక ఆద్యాత్మిక వారసత్వానికి ఇది ఎంతో ముఖ్యం
- ఆ దేశ అధ్యక్షుడు పుతిన్



## ష్టే.. ఎగ్జిట్ ఎవరికో?

ఎగ్జిట్‌పోల్స్ వచ్చేశాయోచ్.. అని అవి పట్టుకుని అటు బిజీబిజీ చర్చావేదికల్లో పాల్గొనే నేతలు, ఇటు గుంపుగా గుమిగూడి ఓ తెగ మాట్లాడేసుకునే జనాలు.. ఎవరు గెలుస్తారనేది చెప్పేశాం, మా బాధ్యత తీరింది అని చేతులు దులిపేసుకునే సర్వే సంస్థలు.. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో కనిపిస్తున్న దృశ్యాలివే. మరి తీరా ఫలితం వచ్చాక ఆ అంచనాలు సరిపోలుతాయా? అంటే.. తలకిందులే అయిన సందర్భాలు అనేకం ఉన్నాయని గతం గుర్తు చేస్తోంది.

-2లో

## హంగ్ వస్తే కింగ్ ఎవరు

- తెలంగాణ అసెంబ్లీలో మొత్తం 119 సీట్లు
- అధిక ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు ఇస్తున్నాయి
- కానీ కొన్ని హంగ్‌ను అంచనా వేస్తున్నాయి
- సాధారణ మెజార్టీ రావాలంటే 60 అసెంబ్లీ స్థానాలు సాధించాలి
- బీఆర్ఎస్‌తో 53 సీట్లు సాధిస్తే.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది
- మజ్లిస్ పార్టీ బీఆర్ఎస్‌కు ఏకపక్షంగా మద్దతు పలుకుతుంది




హైదరాబాద్

తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. పోలింగ్ పూర్తయింది. అధిక ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు ఇస్తున్నాయి. కానీ కొన్ని హంగ్ ను అంచనా వేస్తున్నాయి. అందుకే ఫలితాలు ఎలా వస్తే ఎలా స్పందించాలన్న దానిపై ముందుగానే అన్ని రాజకీయ పార్టీలు ప్లాన్ బీ రెడీ చేసుకుంటాయి. అదీ తేడా కొడితే ఏం చేయాలన్నదానిపై ప్లాన్ సీ కూడా రెడీ చేసుకుంటాయి. ఎన్నికల కౌంటింగ్ తర్వాత హంగ్ వస్తే.. ప్రతిష్టంభన ఏర్పడే అవకాశం లేదు. ఓ రెండు పార్టీలు కలిసి



### కాంట్రాక్టర్లకు వేల కోట్ల చెల్లింపులకు
## బీఆర్ఎస్ ప్లాన్

- తెలంగాణలో కాంగ్రెస్ గెలుస్తుందని ఎగ్జిట్‌పోల్స్ తేల్చాయి
- తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను దీవించారు
- డిసెంబర్ మూడు తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది
- పదేళ్లుగా బీఆర్ఎస్ నేతలు భూదోపిడీలకు పాల్పడ్డారు
- లక్షల కోట్ల విలువైన భూములు ప్రజలకు, ప్రభుత్వానికి చెందకుండా పోయే ప్రమాదం ఏర్పడింది.
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్

తెలంగాణ ఎన్నికలపై ఎగ్జిట్‌పోల్స్ ఆసక్తికర ఫలితాలను వెల్లడించాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రానున్నట్టు ఎక్కువ సంఖ్యలో పోల్స్ సంస్థలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక, తాజాగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ గెలుస్తుందని ఎగ్జిట్‌పోల్స్ తేల్చాయి. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను దీవించారు. డిసెంబర్ మూడు తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం. పదేళ్లుగా బీఆర్ఎస్ నేతలు భూదోపిడీలకు పాల్పడ్డారు. లక్షల కోట్ల విలువైన భూములు ప్రజలకు, ప్రభుత్వానికి చెందకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. ధరణిని అడ్డుపెట్టుకుని హైదరాబాద్ పరిధిలో వేలాది ఎకరాలు దోచుకున్నారు. అధికారులు బీఆర్ఎస్ ప్రభుత్వ ఒత్తిళ్లకు తలొగ్గి అడ్డగోలు పనులు

### తెలంగాణలో రీపోలింగ్‌కు
## అవకాశమే లేదు

- రాష్ట్రంలో మొత్తం 70.74 శాతం పోలింగ్ నమోదు
- పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు ఓట్లు ఎక్కువగా నమోదు
- 2018 ఎన్నికలతో పోలిస్తే 3 శాతం తగ్గిన పోలింగ్
- భువనగిరి జిల్లాలో అత్యధికంగా 90.03 శాతం పోలింగ్
- హైదరాబాద్‌లో అత్యల్పంగా 46.56 శాతం పోలింగ్
- ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నా లక్షా 80 వేల మంది
- 80 ఏండ్లు పైబడిన వారికి ఓట్ ఫ్రమ్ హోమ్ మంచి ఫలితాలను ఇచ్చింది
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్



## మళ్లీ తగ్గేదేలే!

- గాజాపై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్
- కాల్పుల విరమణ పొడిగింపు ఒప్పందాన్ని ఇటు ఇజ్రాయెల్ గానీ, అటు హమాస్ వర్గం ప్రకటించలేదు.
- అమెరికా సహా ప్రపంచ దేశాల విన్నపం మేరకు ఇజ్రాయెల్-హమాస్ మధ్య నాలుగు రోజుల కాల్పుల విరమణ



## సాగర్ డ్యామ్.. కృష్ణాబోర్డు చేతికి

తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడేదాకా తాత్కాలికంగా అప్పగింత

సీఆర్‌పీఎఫ్ పర్యవేక్షణలోకి డ్యామ్.. కేంద్ర హోంశాఖ సూచనతో ఓకే

త్వరలో శ్రీశైలం ప్రాజెక్టు కూడా!.. ఏపీ పోలీసులపై తెలంగాణలో కేసు

నాగార్జునసాగర్‌లో 43 గంటల ఉత్కంఠ.. అయినా ప్రధాన డ్యాంపై తొలగని కంచె

కేఆర్ఎంబీ ఆదేశాల్ని లెక్కచేయని ఏపీ.. 5, 7వ గేట్ల ద్వారా నీటి విడుదల



# పెరిగిన పోలింగ్...

-మొదటి పేజి తరువాయి

పోలింగ్ శాతం పెరగడానికి కారణమని చెప్పాలి. సైలెంట్ వేవ్ ప్రకారం పోలింగ్ జరిగిందంటే అది ఏ పార్టీకి లాభం? అధికారంలో ఉన్న పార్టీకా? లేక ప్రతిపక్షంలో ఉన్న పార్టీలకా? అన్నది మాత్రం ఎవరి ఊహలు వారివే. ఎగ్జిట్ పోల్స్ లో ఎక్కువ ఏజెన్సీలు చెప్పిందిదే తమకు లాభం... సాధారణంగా పోలింగ్ శాతం పెరిగితే అధికార పార్టీకి కొంత వ్యతిరేకత ఉందని విపక్ష పార్టీలు చెబుతుంటాయి. ప్రజల్లో ఉన్న వ్యతిరేకత కూడుగట్టుకుని ఉండి ఓట్ల రూపంలో బయటపడుతుందన్నది ఒకరి అంచనా. ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించడం వల్లనే పెద్దయెత్తున పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారని విపక్ష నేతలు తమ అభిప్రాయంగా చెబుతారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండటం, తమ సమస్యలను పరిష్కరించడంలో శ్రద్ధ చూపకపోవడం తోనే ప్రజలు ఆగ్రహానికి గురై ఎక్కువ మంది పోలింగ్ కు హాజరయ్యారన్నది విపక్షాలు చెబుతున్నాయి. తాము ఇచ్చిన హామీలు కూడా పనిచేయడం వల్లనే ఎక్కువ మంది పోలింగ్ కు వచ్చి తమకు మద్దతుగా నిలిచారని విపక్ష పార్టీలు తమకు తాము సర్ది చెప్పుకుంటాయి. అలాగే అధికార పార్టీ కూడా అంతే. పోలింగ్ శాతం పెరగడం వల్ల తమకే లాభం అన్న వాదనలు కూడా లేకపోలేదు. చేసిన అభివృద్ధితో పాటు ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేసినందున మరోసారి తమకు అవకాశమివ్వాలన్న ఉద్దేశ్యంతో పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారని అధికారంలో ఉన్న పార్టీ చెబుతుంది. త్యధికంగా మెదక్ జిల్లాలో 82.05 శాతం పోలింగ్ నమోదైంది. ఆ తర్వాత జనగామలో 80.2శాతం, యాదాద్రిలో 78.31 శాతం పోలింగ్ నమోదైంది. ఇక అత్యల్పంగా ఎప్పటిలాగే హైదరాబాద్‌లో 40.88 శాతం పోలింగ్ నమోదైంది. జనగామ-80.23, భూపాలపల్లి-76.10శాతం పోలింగ్ ఆదిలాబాద్-73.58, భద్రాద్రి-66.37, హనుమకొండ- 62.46, జగిత్యాల-74.87,



జనగామ-80.23, భూపాల పల్లి-76. 10శాతం పోలింగ్ నమోదైంది. గద్వాల్-73.60, కామారెడ్డి- 73.22 శాతం, కరీంనగర్-69.22, ఖమ్మం-73.77, ఆసిఫాబాద్-71.63, మహబూబా బాద్-77.50 మహబూ బ్‌నగర్‌లో 73.70 శాతం మంది ఓటేశారు. ఇక మంచిర్యాల- 71.59, మేడ్చ ల్-49.25, ములుగు- 75.02, నాగర్క ర్నూల్-70.83, నల్గొండ-75.72, నారాయణపేట- 67.70, నిర్మల్-74.23, నిజామాబాద్-68.30, పెద్దపల్లి- 69.83, సిరి సిల్ల-71.87, రంగారెడ్డి-53.03, సంగారెడ్డి-73.85, సిద్దిపేట-77.19, సూర్యాపేట-74.88, వికారాబాద్-69.79, వనపర్తి-77.54, వరంగల్‌లో -73.04 శాతం మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2018 ఎన్నికల్లో 73.20 శాతం పోలింగ్ నమోదవగా.. 64.26శాతం నమోదైంది. 5 గంటల్లోపు పోలింగ్ బూత్ లోపలికి వెళ్లిన వాళ్లందరికీ ఓటు వేసే అవకాశం కల్పించింది ఈసీ.వేరొకరికి అధికారాన్ని ఇస్తే అభివృద్ధికి కామా పడే అవకాశముందని, అందుకే తమను మరోసారి ఆశీర్వదించేందుకు ఓటర్లు నిర్ణయించుకున్నారని, అందుకే పోలింగ్ కు పోటెత్తారని అధికార పక్షం సహజంగా వాదిస్తుంది. మరి ఈ రెండు వాదనలను తోసిపుచ్చలేం. కానీ ఎవరిది గెలుపు అన్నది తెలియడానికి మరో రెండు రోజులు వెయిట్ చేయాల్సిందే.

# హంగ్ వస్తే కింగ్ ఎవరు

-మొదటి పేజి తరువాయి

ఖచ్చితంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయి. ఆ రెండు పార్టీలు ఏమిటన్నది ఇప్పుడు కీలకం. బీఆర్ఎస్ పార్టీ ఏ జాతీయ పార్టీతో కలుస్తుందన్నదే చర్చనీయాంశం. ఎందుకంటే రెండు జాతీయ పార్టీలు కలవవు. బీఆర్ఎస్‌తో ఓ జాతీయ పార్టీ మాత్రమే కలవాల్సి ఉంటుంది. తెలంగాణ అసెంబ్లీలో మొత్తం 119 సీట్లు ఉన్నాయి. సాధారణ మెజార్టీ రావాలంటే 60 అసెంబ్లీ స్థానాలు సాధించాల్సి ఉంటుంది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితికి ప్రత్యేకమైన అడ్వాంటేజ్ ఉంది. ఆ పార్టీకి 60 సీట్ల అక్కర్లేదు. 53 సీట్లు సాధిస్తే.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. ఎందుకంటే.. మజ్లిస్ పార్టీ బీఆర్ఎస్‌కు ఏకపక్షంగా మద్దతు పలుకుతుంది. తర్వాత ఏమైనా పాలనలో జోక్యం చేసుకుంటుందేమో కానీ.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విషయంలో ఎలాంటి షరతులు పెట్టదు. రెండు పార్టీల మధ్య ఆ అవగాహన ఉంటుంది. ఎలా చూసినా మజ్లిస్ కు ఆరు నుంచి ఏడు స్థానాలు ఖాయం. నాంపల్లి సిట్టింగ్ స్థానంలో కాంగ్రెస్ గట్టి పోటీ ఇస్తోంది. అక్కడ ఫలితం తారుమారైతే ఆరు స్థానాలు ఖాయం. బీఆర్ఎస్‌కు తగ్గే సీట్లు ఈ వీటితో సరిపోతే పంచాయతీనే ఉండదు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణలో మరోసారి అధికారానికి దూరం అవుతాయి. అంటే హంగ్ వస్తే బీఆర్ఎస్ - మజ్లిస్ కలిసేందుకు మొదటి చాయిస్ ఉంది. అయితే ఈ కూటమికి కొన్ని షరతులు వర్తిస్తాయి. అందులో మొదటికి బీఆర్ఎస్ కనీసం 53 లేదా 54 సీట్లు సాధించాల్సి ఉంటుంది. లేకపోతే వర్కవుట్ కాదు. మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ బీఆర్ఎస్ కు ఇన్ని స్థానాలు ఇవ్వడం లేదు. మజ్లిస్ మద్దతు కూడా సరిపోనంత తక్కువగా బీఆర్ఎస్‌కు సీట్లు వస్తే.. ఆ పార్టీకి జాతీయ పార్టీల్లో ఒకదానిని ఎంచుకునే చాయిస్ ఉంది. కాంగ్రెస్ , బీజేపీ పార్టీలతో చర్చలు జరపడానికి అవకాశం ఉంది. అయితే ఎవరు బీఆర్ఎస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తారన్నది కీలకం. మజ్లిస్ ను పూర్తిగా పక్కన పెట్టేస్తే.. బీజేపీకి అంత కన్నా ఎక్కువ సీట్లు వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగితే ఆ రెండు పార్టీలు కలిసే చాన్స్ ఉంటుంది ఎందుకంటే.. బీజేపీ ప్రేమిస్తే బీఆర్ఎస్ ప్రేమించాల్సి ఉంటుంది. దానికి తగ్గట్లుగా రాజకీయాలు చేయడంలో బీజేపీ రాటుదేలిపోయింది. బీజేపీ కీలక నేత బీఎల్ సంతోష్..




బీఆర్ఎస్ పార్టీ .. ప్రభుత్వ ఏర్పాటుకు తమపై ఆధారపడే అన్ని సీట్లు సాధించాలని తమ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారని ఇప్పటికే టాక్ వినిపిస్తోంది. పార్టీ పూర్తి స్థాయిలో మెజార్టీ సాధించడం కష్టమైన పరిస్థితుల్లో బీజేపీ అదే వ్యూహాన్ని అమలు చేసిందని చెబుతున్నారు. ఎన్నికల ఫలితాల ముందు రాజకీయాలకు.. ఎన్నికల ఫలితాల రాజకీయాలకు సంబంధం ఉండదు. అప్పటి రాజకీయాలు అప్పటివే. బీఆర్ఎస్, బీజేపీ పొత్తుల్ని ఎవరూ కాదనలేరు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత మెజార్ట రాకపోతే కాంగ్రెస్ ఏం చేస్తుందన్నది కూడా ఆ పార్టీకి ప్లాన్ బీ ఉందో లేదో స్పష్టత లేదు. నిజానికి తెలంగాణ ఎన్నికలు ఇతర పార్టీల కంటే.. కాంగ్రెస్ కు అతి పెద్ద సవాల్. కాంగ్రెస్ మెజార్టీ మార్క్ ను తెచ్చుకుంటే... ఏ సమస్యా ఉండదు. ఓ సారి కాంగ్రెస్ సీఎం ప్రమాణస్వీకారం చేస్తే.. ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి ఏం చేయాలో అది చేస్తారు. గతంలో కేసీఆర్ చూపించిన దారిలోనే వెళ్లవచ్చు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే.. ఆ ప్రభుత్వానికి మజ్లిస్ మద్దతు తెలుపుతుంది. అందులో సందేహం లేదు. కానీ ప్రభుత్వం ఏర్పాటుకు సీట్లు తగ్గితే కాంగ్రెస్ బీఆర్ఎస్‌తో కలుస్తుందా లేదా అన్నది హాట్ టాపిక్. బీఆర్ఎస్ ఒక వేళ బీజేపీ వద్దు.. కాంగ్రెస్ తోనే కలుద్దామన్న ప్రతిపాదన తెస్తే.. ఏం చేస్తుందన్నది ప్లాన్ బీలో భాగం. ఒక వేళ అధికారంలో భాగం పంచుకోకపోతే గెలిచిన ఎమ్మెల్యేలు ఉంటారన్న గ్యారంటీ లేదు. అధికారంలో భాగం అయితే.. ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ మారుతుంది. అదే జరిగితే కాంగ్రెస్ కు భవిష్యత్ లో నష్టం జరుగుతుంది. రేవంత్ రెడ్డి వంటి నేతలు బీఆర్ఎస్ తో కలిసి అధికారం పంచుకోవడాన్ని అసలు అంగీకరించకపోవచ్చు. తెలంగాణ ఫలితాల్లో హంగ్ అంటూ వస్తే అసలు పరీక్ష కాంగ్రెస్ పార్టీకే ఎదురవుతుంది. పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్నపార్టీకి ఎమ్మెల్యేల్ని కాపాడుకోవడం పెద్ద సమస్య అవుతుంది. మరో ఐదేళ్లు ప్రతిపక్షంలో పోరాడటం సమస్యగా మారుతుంది. అలాగని బీఆర్ఎస్ పార్టీతో కలవలేరు. ఒక వేళ మజ్లిస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలిగిగే సీట్లు తెచ్చుకున్నా... అది ముళ్లబాటే అవుతుంది. అందుకే ఇతర పార్టీల ప్లాన్ బీ, సీల కన్నా ... పూర్తి మెజార్టీ రావాలని కాంగ్రెస్ కోరుకుంటోంది.


## గులాబీ హ్యాట్రిక్ సాధ్యమేనా

ఓటర్లు తమ నిర్ణయాన్ని ఈవీఎంలలో నిక్షిప్తం చేస్తున్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇప్పటికే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం ఎన్నికలు ముగిశాయి. తెలంగాణ ఎన్నికలు జరుగుతున్నాయి. డిసెంబర్ 3న ఐదు రాష్ట్రాల ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఫలితాలే వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికలపై ప్రభావం చూపుతాయి. తెలంగాణలో ఓటింగ్ ముగిసిన తర్వాత సాయంత్రంలోగా వెలువడే ఎగ్జిట్ పోల్ అంచనాలపైనే అందరి దృష్టి ఉంటుంది అధికార భారత రాష్ట్ర సమితిని గద్దె దించేందుకు విపక్ష కాంగ్రెస్, బీజేపీ తీవ్రంగా శ్రమిస్తున్నాయి. కాంగ్రెస్ అయితే బీఆర్ఎస్‌తో ఢీ అంటే డీ అన్నట్లుగా ప్రచారం నిర్వహించింది. ఇక చివరకు ప్రచారంలో బీజేపీ కూడా జోరు పెంచింది. వరుసగా మూడోసారి అధికారాన్ని నిలబెట్టుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తుండగా, రాష్ట్రంలో తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ గట్టిపోటీనిస్తోంది. మరోవైపు రాష్ట్రంలో తన ఉనికిని చాటుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్ ప్రచారం ప్రధానంగా బీఆర్ఎస్ ప్రభుత్వంలోని అవినీతిని లక్ష్యంగా చేసుకుంది. ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లింది. ఇక బీజేపీ 'డబుల్ ఇంజన్ ప్రభుత్వం' పేరుతో ప్రచారం చేసింది. కుటుంబ రాజకీయాలతో గులాబీ పార్టీపై ఎదురు దాడి చేసింది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రచార సమయంలో అనేక సమావేశాలలో ప్రసంగించారు, భారీ అభిమానుల మధ్య సోమవారం హైదరాబాద్‌లో రోడ్‌షో నిర్వహించడంతోపాటు, కేసీఆర్ 96 ఎన్నికల సభలు నిర్వహించారు. ప్రధాని మోదీతో పాటు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా సహా పలువురు కేంద్రమంత్రులతోపాటు కాంగ్రెస్ నేతలు మల్లికర్జున ఖర్గే, రాహుల్ గాంధీ తమ తమ పార్టీ అభ్యర్థుల కోసం ఓట్ల కోసం ప్రచారం చేశారు.

# తెలంగాణలో రీపోలింగ్‌కు అవకాశమే లేదు

-మొదటి పేజి తరువాయి

అందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఓట్ల లెక్కింపు కోసం మొత్తం 49 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇది మంచి ఫలితాలను ఇచ్చిందని అన్నారు. ఈ ఎన్నికల్లో లక్షా 80 వేల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. ఓట్ ఫ్రమ్ హోమ్ మంచి ఫలితాలను ఇచ్చిందని, 80 ఏండ్లు పైబడిన వారికి ఓట్ ఫ్రమ్ హోమ్ అవకాశం కల్పించామని అన్నారు. ఎన్నికల కోసం 2 లక్షల కంటే ఎక్కువ మంది సిబ్బంది కష్టపడ్డారని చెప్పారు. రాష్ట్రంలో రీపోలింగ్‌కు అవకాశం లేదని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా 90.03 పోలింగ్ జరిగింది. హైదరాబాద్ జిల్లాలో అత్యల్పంగా 46.68 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. 2018లో పోలింగ్ 73.37 శాతం పోలింగ్ నమోదు అయ్యినట్టు తెలిపారు. గతంలో కంటే ఈ ఎన్నికల్లో రెండు శాతం పోలింగ్ తగ్గింది. తెలంగాణలో




రిపోలింగ్‌కు ఎక్కడా అవకాశం లేదు. మునుగోడులో అత్యధికంగా 91.5 శాతం, యాకత్‌పురలో అత్యల్పంగా 39.6 శాతం పోలింగ్ నమోదు అయినట్టు వెల్లడించారు. 80 ఏళ్లు పైబడిన వారికి హెూమ్ ఓటింగ్ కల్పించాం. ఎల్లుండి 49 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుంది' దేవరకద్రలో పది మంది ఉన్నా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశాం. పలు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంల మార్పిడి జరిగింది. ఆయా పార్టీ ఏజెంట్ల మధ్యనే స్ట్రాంగ్ రూమ్‌కి తరలింపు జరిగింది. పోలింగ్‌పై స్క్రూటినీ ఇవ్వాళ ఉదయం నుంచి జరుగుతుంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఉంటుంది. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 40 కేంద్ర కంపెనీల బలగాలు భద్రతలో ఉన్నాయి. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎక్కువ పోలింగ్ శాతం నమోదు అయింది. లెక్కింపు జరిగినా కూడా మళ్ళీ రెండు సార్లు ఈవీఎంలు లెక్కిస్తారు. ప్రతీ రౌండ్‌కు సమయం పడుతుంది. ఈసీఐ నిబంధనల ప్రకారం జరుగుతుంది. ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుంది. 8.30 నిమిషాల నుంచి ఈవీఎంల లెక్కింపు ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 49 కౌంటింగ్ కేంద్రాలు. హైదరాబాద్‌లో 14 ఉన్నాయి. ప్రతీ టేబుల్‌కు ఐదుగురు ఉంటారు. కౌంటింగ్‌కు సిద్ధం అవుతున్నాము' అని అన్నారు.

## కాంట్రాక్టర్లకు వేల కోట్ల చెల్లింపులకు బీఆర్ఎస్ ప్లాన్

-మొదటి పేజి తరువాయి



చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. రెవెన్యూ వ్యవస్థను అప్రమత్తం చేస్తున్నాం. కాంట్రాక్టర్లకు వేల కోట్ల చెల్లింపులు ఈ రెండు, మూడు రోజుల్లో చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అటు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్‌పై సంచలన ఆరోపణలు చేశా రు. తాజాగా రేవంత్ మాట్లాడుతూ.. కేసీఆర్ ఓటమి భయంతో రైతుబంధు నిధులను ఇతర మార్గాలకు మళ్లిస్తున్నారు. కమీషన్ల కోసం రైతుబంధు నిధులు కాంట్రాక్టర్లకు ఇస్తున్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న అసైన్డ్ మెంట్ భూములను ఇతరుల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేసే పక్రియ జరుగుతోంది. ప్రభుత్వ అన్ని ట్రాన్సాక్ష?న్స్‌పై నిఘా పెట్టాలని ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తాం. ప్రభుత్వ ట్రాన్సాక్షన్‌పై విజిలెన్స్ నిఘా పెట్టాలని ఇటు హైదరాబాద్‌లో అటు ఢిల్లీలో ఎన్నికల సంఘం, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

## టఫ్ ఫైట్‌పైనే ఆశలు

హైదరాబాద్ : తటస్థ ఓటర్లపైనే బీఆర్ఎస్ ఆశలు పెట్టుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో వారి ఓటుతోనే గట్టెక్కుతామని ఆ పార్టీ అధిష్టానం భావిస్తున్నది. గెలుపు తమదేనంటూ నేతలు సైతం కేడర్‌కు భరోసా ఇస్తున్నారు. గతేడాది వచ్చిన పోల్ పర్సంటేజీ వస్తుందని ఆశిస్తున్నారు. పోలింగ్ సరళిపై గులాబీనేత పరిశీలించి కేడర్‌కు సైతం పలు సూచనలు చేసినట్లు సమాచారం. ఏ ఎన్నికలు వచ్చినా అన్ని పార్టీలకు తటస్థంగా ఉండే ఓటర్లే కీలకం. వారే గట్టెక్కించేది. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లోనూ తటస్థ ఓటర్ల సంఖ్య అనూహ్యంగా పెరిగినట్లు సమాచారం. దీంతో బీఆర్ఎస్ వారిపైనే ఆశలు పెట్టుకుంది. ఇతర ప్రాంతాల్లో ఉన్నవారిని గ్రామాలకు తీసుకొచ్చి ఓటు వేయించడంతో పాటు గ్రామంలో ఉన్న తటస్థులను సైతం ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.వారికి తాయిలాలు ఇచ్చి మరీ ఓటు వేయించినట్లు ప్రచారం జరుగుతున్నది. దీంతో గట్టెక్కుతామని బీఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోపార్టీ వైపు మొగ్గుచూపకుండా ప్రమాణం కూడా చేయించుకొని ఓటు వేయించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. వారిపై వేసిన ప్రణాళిక సక్సెస్ అయిందని, దీంతో గట్టెక్కుతామనే విశ్వాసాన్ని నేతలు వ్యక్తం చేస్తున్నారు. కేడర్‌కు సైతం అదే భరోసా ఇస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా గులాబీ అధినేత కేసీఆర్ పక్కా వ్యూహాలు రచించారు. అందుకు అనుగుణంగా ప్రచారసరళి చేపట్టారు. ప్రతీ ఓటరు కీలకమని కేడర్‌కు సూచించడంతో గురువారం ఎన్నికల పోలింగ్ సరళిపై పరిశీలన చేశారు. గంటగంటకు సర్వే రిపోర్ట్ తెప్పించుకొని ఏ జిల్లాలో తక్కువ పోలింగ్ నమోదైంది, అందుకు గల కారణాలు ఏమిటి అనేది అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. కేడర్‌కు సైతం పోలింగ్ శాతం పెంచేలా పలు సూచనలు ఇచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వ పనితీరుపట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని, విజయం తథ్యమని పార్టీ నేతలకు సూచించినట్లు సమాచారం. 2018లో బీఆర్ఎస్ పార్టీకి 46.8 శాతం ఓట్లు వచ్చాయి. అయితే ఈసారి కూడా అలాగే వచ్చే అవకాశం ఉందని ఆ పార్టీ అధిష్టానం ధీమా వ్యక్తం చేస్తున్నది. పోలింగ్ శాతం ఒకటీ రెండు శాతం తగ్గినా ప్రభుత్వానికి ఢోకాలేదనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నది. బీఆర్ఎస్‌కు ఉన్న ఓటు బ్యాంకు మాత్రం మరో పార్టీకి బదిలీ కాలేదని, ప్రభుత్వ పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఈసారి కూడా బీఆర్ఎస్‌కు 40 శాతానికి పైగా ఓట్లు వస్తాయనే ధీమాతో ఉన్నారు. ఈ అంచనాలు సక్సెస్ అవుతాయా? తారుమారు అవుతాయా? అనేది చూడాలి.

## కౌంటింగ్‌కు సర్వం సిద్ధం..

ఈసారి ఉల్లంఘన కేసులు ఎన్నంటే?

ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు




హైదరాబాద్: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఇక, ఓట్ల లెక్కింపు ఈనెల మూడో తేదీన(ఆదివారం) జరుగనుంది. ఈ నేపథ్యంలో కౌంటింగ్ కోసం ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. దీంతో, ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. నలభై కంపెనీల బలగాలతో పటిష్ట భద్రతను ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. అలాగే, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాల్లో 1,766 లెక్కింపు టేబుళ్లు ప్లాన్ చేశారు. కౌంటింగ్ కేంద్రాల్లో 131 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లను ఏర్పాటు చేయగా.. ఆరు నియోజకవర్గాల్లో 500కు పైగా పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందని అధికారులు వెల్లడించారు. అలాగే, ఉదయం 10 గంటలకు మొదటి ఫలితం వెల్లడవుతుందన్న ఈసీ పేర్కొంది. ప్రతీ టేబుల్‌పై మైక్రో అబ్జర్వర్.. కౌంటింగ్ సూపర్ వైజర్.. ఇద్దరు అసిస్టెంట్లు ఉంటారు. ఇక, ఎన్నికల నిబంధనలపై 2023లో 13 వేల కేసులు నమోదైనట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. ఇక, 2018 ఎన్నికల్లో నిబంధనల ఉల్లంఘనలపై 2,400 కేసులు అయినట్టు స్పష్టం చేశారు.

## పార్టీలు మారితే...

## ఇంటి ముందు ధర్నాలు

హైదరాబాద్ : తెలంగాణ దంగల్ ముగిసింది.. 70 శాతానికి పైగా పోలింగ్ నమోదు కాగా.. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ తరుణంలో టీజేఎస్ చీఫ్.. ప్రొఫెసర్ కోదండరాం సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు అసంతృప్తి ఉందంటూ కోదండరామ్ పేర్కొన్నారు. గెలిచిన నేతలు పార్టీలు మారకుండా చూడాలంటూ అభిప్రాయపడ్డారు. పార్టీలు మారితే వాళ్ల ఇళ్ల ముందు ధర్నాలు చేస్తామంటూ హెచ్చరించారు. తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను.. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలంటూ కోదండరాం సూచించారు. కృష్ణా నీటి వివాదంతో ప్రయోజనం పొందాలని చూశారని.. అది భగ్నమైందని కోదండరామ్ అభిప్రాయపడ్డారు. దౌర్జన్యం, దోపిడిపై తిరుగుబాటే ఈ సారి జరిగిన అసెంబ్లీ ఎన్నికలు అంటూ వివరించారు. ఎగ్జిట్ పోల్స్ చూపినట్టే డిసెంబర్ 3న ఈ అధికార పార్టీని ఖచ్చితంగా సాగనంపుతారంటూ జోస్యం చెప్పారు.ఇలాంటి సందర్భాలు చాలా అరుదుగా వస్తాయని, ఇదొక అద్భుతమైన ప్రజా చైతన్యమంటూ కోదండరాం అభిప్రాయపడ్డారు. దోపిడీని అంతం చేసేందుకే తాము కాంగ్రెస్ కు మద్దతిచ్చామని.. ఇప్పుడే కాదు ప్రజాస్వామ్య పాలకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని కోదండరాం చెప్పారు. ఉద్యమ కాలంలో తమకు ఏమైతే కావాలని పోరాటం చేశామో.. ఇప్పుడది నెరవేరేందుకు సమయం ఆసన్నమైందని అనిపిస్తుందన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రజలు ఈ సారి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించరని, ఇప్పటికే అలా పాల్పడే వారి ఇంటి ముందు ఆందోళనలు చేసేందుకు సిద్ధమై ఉన్నారనుకుంటున్నానని కోదండరాం వ్యాఖ్యానించారు.తెలంగాణ ఎన్నికల్లో టీజేఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే.. కానీ ఎలాంటి సీట్లను కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ .. టీజేఎస్ పార్టీకి పలు స్పష్టమైన హామీలను ఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ పదవులతోపాటు.. కేబినెట్‌లో అవకాశం కల్పిస్తామని హామీనిచ్చింది. ఎన్నికల నోటిఫికెషన్ తర్వాత కోదండరాం తో సంప్రదింపులు జరిపిన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఇన్‌ఛార్జ్ మాణిక్ రావు ఠాక్రే.. పలు హామీలను ఇచ్చారు. వాటికి అంగీకరించిన కోదండరాం కాంగ్రెస్ తో కలిసి పనిచేసేందుకు సిద్ధమని తెలిపారు. దీనిలో భాగంగా కోదండరాం పలు ప్రచార సభల్లో కూడా పాల్గొని కాంగ్రెస్ కు ఓటెయ్యాలంటూ సూచించారు. ఈ క్రమంలో కోదండరాం చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.



## త్రిశక్తి మాత ఆలయంలో సామూహిక చండీ హెూమం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 1కోరుట్ల పట్టణంలో గల గణేష్ నవదుర్గమండలి ఆధ్వర్యంలో శుక్రవారం క్రవారం త్రిశక్తి మాత ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శివ సారధ్యంలో సామూహిక చండీ హెూమం నిర్వహించారు సుమారు 150 జంటలు పాల్గొన్నాయి ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తమ కోరిన కోరికలు నెరవేర్చాలని ప్రార్థించారు అనంతరం అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ కార్తీక మాసం శుక్రవారం త్రిశక్తి మాత ఆలయంలో పంటలు సమృద్ధిగా పండి ప్రజలు పిల్లాపాపలతో సుఖంగా జీవించాలని కోరుతూ ఈ చండీ హెూమం నిర్వహించినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో గణేష్ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకర్ కోశాధికారి ఆడువాల ప్రభాకర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం



కా ప్రా, వార్త మిర్రర్, డిసెంబర్ 01: ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమంటున్నారు పలువురు రాజకీయ విశ్లేషకులు.రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక పవనాలు వీస్తున్నప్పటికీ ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుస్తారని గురువారం జరిగిన ఓటింగ్ సరళిని బట్టి స్థానిక రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.పార్టీలకు అతీతంగా వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చారని అంటున్నారు.గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసే ఓడిపోవడం,మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సోదరుడు కావడం,బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు,నియోజకవర్గ ప్రజలందరికీ సుపరిచితుడు కావడం ఆయన గెలుపుకు దోహదపడతాయన్నారు.రాష్ట్రంలో ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నప్పటికీ ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డిదే గెలుపని అంటున్నారు. ఎన్నికల వాతావరణం కాంగ్రెస్కు అనుకూలంగా ఉంటే ఉప్పల్లో బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి ఐదు లేక ఆరు వందల ఓట్లతో గెలుస్తారని,లేకపోతే 50 నుంచి 60 వేల మెజార్టీతో గెలుస్తారని విశ్లేషకులు భావిస్తున్నారు.ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి వ్యవహార శైలి పార్టీ క్యాడర్,నాయకులు, కార్యకర్తలకు ఇబ్బందిగా మారంతో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మెజారిటీ పై ప్రభావం పడుతుందని అంటున్నారు.ఉప్పల్ లో 51.35 శాతం పోలింగ్ జరగడంతో పోటీ కాంగ్రెస్ పార్టీతోనే ఉంటుందని,బిజెపి డిపాజిట్ కు చేరువలో ఉంటుందన్నారు.ఏది ఏమైనాప్పటికీ ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమంటున్నారు.



## గొర్ల మందపై పిచ్చికుక్కల దాడి

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, డిసెంబర్01:జగిత్యాల జిల్లా భీమారం మండలంలోనిగోవిందారం గ్రామంలో భూపతి కొండమల్లయ్య అనే మేకల కాపరి కి సంబంధించిన 20 మేకలు మరియు గొర్లు కుక్కల దాడిలో మరణించడం జరిగింది అర్ధరాత్రి రెండు మూడు గంటల సమయంలో తన గొర్ల కొట్టంలో కి కుక్కలు ప్రవేశించి సుమారు 20 గోర్లు మేకల పై దాడి చేసి వాటిని చంపడం జరిగింది. పేద కుటుంబానికి సంబంధించిన గొర్ల కాపరి యొక్క గోర్లు కుక్కల దాడిలో మరణించడం వల్ల పేద కుటుంబానికి చెందిన గొర్ల కాపరి మనస్థాపనకు గురి కావడం జరిగింది. సుమారు రెండు లక్షల రూపాయలు విలువచేసే మేకలు గొర్రెలు చనిపోవడం బాధాకరమని ప్రభుత్వం సహాయం అందించి నన్ను ఆదుకోవాలని గొర్ల కాపరి కోరడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కరండ్ల మధుకర్ ఇట్టి విషయాన్ని వెటర్నరీ అధికారి మరియు రెవెన్యూ అధికారులకు తెలియపరచగా వెటర్నరీ డాక్టర్ వెన్నెల రెవెన్యూ అధికారులు వచ్చి గొర్ల కాపరి తో మాట్లాడి దాడి జరిగిన స్థలాన్ని పరిశీలన చేసి పంచనామ నిర్వహించడం జరిగింది..

## బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపు కోసం

## నిరంతరం కృషిచేసిన కార్యకర్తలకు పేరుపేరునా పాదాభివందనాలు

## ఆమనగల్లు మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్



ఆమనగల్లు వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 1కల్వకుర్తి నియోజకవర్గం రెండు మున్సిపాలిటీలు ఏడు మండలాలకు సంబంధించిన బి ఆర్ ఎస్ పార్టీ కోసం అలుపెరుగని రాత్రి పగళ్ళు పోరాటం చేసిన కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు పేరుపేరునా పాదాభివందనాలు తెలియజేసిన అమనగల్లు మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్



## 5000 రూపాయల ఆర్థిక సహాయం అంతటి.పారిజాత నర్సింహ గౌడ్

చిట్యాల వార్తా మిర్రర్:వెలిమినేడు గ్రామంలోని 11వ వార్డు కి చెందిన మేడి మల్లేష్ మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి , కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి.పారిజాత నర్సింహ గౌడ్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సత్తిరెడ్డి ,కొంపల్లి. వెంకట్ రెడ్డి,చీమల.వీరేశం,మంకాల. లింగయ్య,అంశల.సత్తయ్య, కంచుకొమ్ముల. శ్రీను,పబ్బు.గిరి, ఖాజాపాషా,మాస .రమేష్,మేడి. రాములు,జనగాం సత్తయ్య, మంకాల .నర్సింహ, అంతటి.రవితేజ, మేడి.లింగయ్య,వడ్డేపల్లి.శివ ప్రసాద్, బైకాని.స్వామి తదితరులు పాల్గొన్నారు.



## అన్యాయాన్ని లోకానికి చాటడానికే నామినేషన్ వేశా

## మీడియా సహకారం మరువలేనిది

## అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థిని చిటి శ్యామల

వార్త మిర్రర్ :జగిత్యాలజిల్లా ప్రతినిధి :డిసెంబర్ 1: నా పెద్ద కొడుకు ద్వారా తనకు జరిగిన అన్యాయాన్ని లోకానికి చాటడానికే జగిత్యాల అసెంబ్లీ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశానని ఎవరికి నష్టం కలిగించడం నా ఉద్దేశం కాదని ఎమ్మెల్యేగా నామినేషన్ వేసిన చిటి శ్యామల అన్నారు శుక్రవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ సమీపంలో మీడియాతో మాట్లాడారు తన సమస్యను లోకానికి చాటడానికే నామినేషన్ వేయడం జరిగిందని మీడియా సహకారంతో దేశ విదేశాల్లో నుంచి మద్దతు దొరికిందని శ్యామల చెప్పారు నా సమస్యను జరిగిన అన్యాయాన్ని లోకానికి చాటిన జగిత్యాల ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు శ్యామల కృతజ్ఞతలు తెలిపారు డబ్బు, పలుకుబడి కలిగిన తన పెద్ద కొడుకు మూలంగా నాకు జరిగిన అన్యాయం కోర్టు కేసుల అంశం ప్రజలకు పాలకులకు అధికారులకు తెలియజేయడమే నామినేషన్ ప్రధాన ఉద్దేశమని శ్యామల చెప్పారు. కేవలం నామినేషన్ వరకే పరిమితమైనామని ఎటువంటి ప్రచారాలకు పోలేదని పోటీలో ఉన్న ఎవరికి నష్టం కలిగించడం తమ ఉద్దేశం కాదని చీటి శ్యామల అన్నారు తన సమస్యను ప్రపంచానికి చాటిన జగిత్యాల మీడియా మిత్రులకు మరోసారి శ్యామల కృతజ్ఞతలు తెలిపారు



## స్ట్రాంగ్ రూమ్ సెంటర్ వద్ద భద్రత

## ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 1:వీఆర్ కే కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ భవన స్ట్రాంగ్ రూమ్ ల భద్రత పరమైన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు పోలింగ్ ముగిసిన అనంతరం పోలైన ఈవీఎం ల భద్రతకై నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు మరియు కౌంటింగ్ హాలులవద్ద పూర్తిస్థాయిలో అవసరమయిన పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసామని తెలిపారు వీటి భద్రతకై కేంద్ర సాయుధ బలగాలని కేటాయించామని విధుల్లో ఉన్న అధికారులకు తగు సూచనలు చేశామని ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి స్థాయిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని కౌంటింగ్ ముగిసే వరకు ఎటువంటి భద్రతాపరమైన సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని ఎస్పీ తెలిపారు



## బీజేపీ స్వయంకృత అపరాధం ఆ తప్పే

## తెలంగాణా ఎన్నికల్లో బీజేపీ కొంప ముంచిందని చర్చ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 1తెలంగాణ రాష్ట్రంలో హెూరాహెూరీగా జరిగిన ఎన్నికలు చిన్న చిన్న సంఘటనలు మినహాయించి ప్రశాంతంగానే కొనసాగాయి. ప్రధాన రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలపై బోలెడు ఆశలు పెట్టుకున్నాయి. మూడోసారి అధికారంలోకి రావాలని బీఆర్ఎస్, ఎలాగైనా బీఆర్ఎస్ ను గద్దె దించాలని కాంగ్రెస్, బీజేపీలు కంకణం కట్టుకొని మరీ ఎన్నికల పోరులో తలపడ్డాయి. ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్ర ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుని తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు.ప్రస్తుతం స్ట్రాంగ్ రూంలో ఈవీఎంలలో ఓటరు తీర్పు భద్రపరచబడి ఉంది. అయితే ఎన్నికల పోలింగ్ తర్వాత వచ్చిన ఎగ్జిట్ పోల్స్ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశాయి. మొత్తం 20 ఎగ్జిట్ పోల్స్ లో 17 ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీదే ఆధిక్యమని తేల్చి చెప్పాయి. కొన్ని ఎగ్జిట్ పోల్స్ హంగ్ వస్తాయని చెప్పినప్పటికీ, మొత్తంగా కాంగ్రెస్ పార్టీ దూకుడును చూపించిందని తేల్చాయి.ఇదే సమయంలో బిజెపి పరిస్థితి పైన కూడా ఆసక్తికర చర్చ జరుగుతుంది. బిజెపి చేసిన స్వయంకృత అపరాధం వల్లే తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోలేకపోతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బండి సంజయ్ తెలంగాణా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉన్నట్టు తర్వాత పార్టీ లేదని అంటున్నారుబిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ కి పార్టీ పగ్గాలు అప్పగించిన సమయంలో ఓ రేంజ్ లో బిజెపి, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదిగిందని, కానీ ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా బండి సంజయ్ ను తొలగించడం వల్ల, ఆ స్థానంలో కిషన్ రెడ్డికి పట్టం కట్టడం వల్ల తెలంగాణలో బిజెపి దెబ్బతిందని చర్చ జరుగుతుంది.బండి సంజయ్ ఎన్నికల సమయంలో కూడా తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా కొనసాగితే, పార్టీ శ్రేణుల్లో జోష్ ఉండేదని, అలాగే కెసిఆర్ ను టార్గెట్ చేయడంలో బండి సంజయ్ చాలా బాగా సక్సెస్ అయ్యే వారని ప్రజలు చర్చిస్తున్నారు. బండి సంజయ్ ను మార్చి బిజెపి స్వయంకృత అపరాధం చేసిందని, దాని ఫలితంగానే తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం బిజెపి మూడవ స్థానంలో ఉందని చెబుతున్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం నీ కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

చిట్యాల వార్తా మిర్రర్:వేముల వీరేశం నీ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసిన చిట్యాల కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో కొసనం అశోక్, బొబ్బిలి రాంరెడ్డి, గుంటోజు శ్రీను,కమ్మపాటి సైదులు, కందటి కృష్ణ రెడ్డి



## బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు పేరుపేరునా పాదాభివందనాలు

## నా బలం నా బలగం నాకు అండగా నిలిచిన నా కార్యకర్తలు

## బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 1బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు నా బలం నా బలగం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అభిమానులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుండి నేటి వరకు కల్వకుర్తి నియోజకవర్గం లోని బీఆర్ఎస్ పార్టీ విజయానికి పగలు రాత్రి తేడా లేకుండా అహర్నిశలు కృషి చేసిన పార్టీ కుటుంబ సభ్యులకు నా అభిమానులకు ముఖ్యంగా కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు పేరుపేరునా నా హృదయపూర్వక పాదాభివందనాలు తెలియజేశారు. మీ ప్రేమ మీ నమ్మకం మీ ఆప్యాయత ఎప్పటికీ నా మీద ఇలాగే ఉండాలని జైపాల్ యాదవ్ కోరారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు

## కృతజ్ఞతలు: ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీమ్ భరత్

శంకర్పల్లి: డిసెంబర్ 01: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్పల్లి మండల, మున్సిపల్ కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీమ్ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన నివాసంలో భీమ్ భరత్ మాట్లాడుతూ ప్రజలు తమపై చూపిన ఆదరణ వెలకట్టలేనిదని భరత్ అన్నారు. శంకర్పల్లి మండల, మున్సిపల్ నాయకులు శుక్రవారం భరత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం భరత్ పోలింగ్ జరిగిన తీరును నాయకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ నసిరుద్దీన్, యువ నేతలు ప్రశాంత్ కుమార్, శ్రీకాంత్ ముదిరాజ్, శశికాంత్ ఉన్నారు.



## శంకర్పల్లిలో నాగు పాము కలకలం

శంకర్పల్లి: డిసెంబర్ 01: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్పల్లి మున్సిపల్ పరిధి సంగారెడ్డి రోడ్డు పక్కన గల ఖాళీ ప్రదేశంలో శుక్రవారం పాము కలకలం సృష్టించింది. దీంతో ఒక్కసారిగా అక్కడ క్రికెట్ ఆడుతున్న పిల్లలు భయంతో పరుగులు పెట్టారు. పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి వెళ్లి పోయిందని స్థానికులు తెలిపారు. ఎవరికీ ఏమీ కాకపోవడంతో అక్కడ ఉన్నవాళ్లు అంతా ఊపిరిపీల్చుకున్నారు. పిల్లలు జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ ఛైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ తల్లిదండ్రులకు సూచించారు.




## దేవరకొండలో బిఆర్ఎస్ పార్టీ మంచి మెజారిటీ తో గెలుస్తుంది

## తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయం

## విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్ర కుమార్

దేవరకొండ డిసెంబర్ 01 వార్త మిర్రర్ దేవరకొండలో బిఆర్ఎస్ పార్టీ మంచి మెజారిటీ తో గెలుస్తుంది అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.....20 నుండి 25 వేల మెజారిటీ సాధించబోతున్నం అని ఆయన అన్నారు. పనికిమాలిన ఎగ్జిట్ పోల్ తో సంబంధం లేకుండా కేసీఆర్ మూడో సారి సీఎం కాబోతున్నారు అని ఆయన అన్నారు.తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారులే బిఆర్ఎస్ ను గెలిపించబోతున్నాయి అని ఆయన అన్నారు.శాసనసభ ఎన్నికల్లో ప్రభుత్వం మీద నమ్మకం ఉంచి కారు గుర్తుకు ఓటేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల్లో ముందుండి నడిపిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ నీ కలిసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 1కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ని తమ నివాసంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఒగ్గు దామోదర్,బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి,ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపి ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం చేసిన వెల్డింగ్ అండ్ ఇంజనీరింగ్ అసోసియేషన్

మెట్ పల్లి వార్త మిర్రర్ డిసెంబర్ 1: మెట్ పల్లి వెల్డింగ్ అండ్ ఇంజనీరింగ్ ఓనర్ అసోసియేషన్ మెట్ పల్లి ఆధ్వర్యంలో శుక్రవారం సంఘ సమావేశంలో వెల్డింగ్ అండ్ ఇంజనీరింగ్ ఓనర్ అసోసియేషన్ సభ్యుడైన యమ సుధాకర్ ఇటీవల మరణించడంతో సంఘం తరఫున ఆయన కుటుంబానికి 75 వేల రూపాయలు సంఘం అధ్యక్షులు ఎం ఏ పెద్ద సలీం మరియు కార్యవర్గం ఆయన భార్య విజయ కి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ సంఘంలో ఎవరు మరణించిన వారి కుటుంబ పెద్దగా ఆర్థిక భారము కుటుంబం పడుతున్నందున వారి కొంత మేర ఆర్థిక సహకారం చేయాలన్న ఉద్దేశంతో ఇటువంటి సంఘం తరఫున ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎంఎ పెద్ద సలీం, కొడిమ్యాల వెంకటస్వామి, ఆరాపేట శ్రీనివాస్, కొండ మురళి, ఎండి చిన్న సలీం, మ్యాదారపు శ్రీనివాస్, శ్రీ గద్దె శ్రీనివాస్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

మెట్ పల్లి వార్త మిర్రర్ డిసెంబరు 1:మెట్ పల్లి పట్టణంలోఎయిడ్స్ డే పురస్కరించుకొని శుక్రవారం మెట్ పల్లి డిగ్రీ కళాశాల లో ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ రాజా రత్నాకర్ విద్యార్థిని విద్యార్థులకు ఎయిడ్స్ పై సెమినార్ నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధికి చికిత్స లేదని నివారణ ఒకటే మార్గం అని ఇది నిజమని వారికి అవగాహన కల్పించారు. ఎయిడ్స్ పై కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ డాక్టర్ రాజ రత్నాకర్, గట్టయ్య, దశరథం, మధు, గణేష్, శ్రీనివాస్, నాగేశ్వర్ చారి, అమీనా, ఫాతిమా, లెక్చరర్లు, విద్యార్థిని పాల్గొన్నారు





## కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,వార్తా మిర్రర్, డిసెంబర్01: కమీషనర్ అఫ్ పోలీస్,జిల్లా ఎన్నికల పరిశీలకులు,జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు.జిల్లాలోని ఐదు శాసనసభ నియోజకవర్గాల పరిధిలో ప్రశాంత వాతావరణం సాఫీగా పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఓట్ల లెక్కింపు కేంద్రాలలోని స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చారు.రాచకొండ పోలీస్ కమీషనర్ డి. ఎస్.చౌహన్,జిల్లా పరిశీలకులు ఎస్.కె.జైన్, పూర్వా గార్గ్,అమన్ మిట్టల్ తో కలిసి మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్, కీసరలోని బోగారం హెూలీమేరి ఇంజనీరింగ్ కాలేజీలో కౌంటింగ్ కేంద్రాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 3వ తేదీన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు.ఉదయం ఎనిమిది గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది.అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.స్ట్రాంగ్ రూమ్ల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు.కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు,అభ్యర్థులు,ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించారు.తాగునీరు, విద్యుత్ సరఫరా,కౌంటింగ్ టేబుల్స్,ఇతర అన్ని ఏర్పాట్లను నిశితంగా పరిశీలన చేశారు. కౌంటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా సాఫీగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,డీసీపీ జానకి,ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నేత బట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసూర్యాపేటలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభుత్వం ఏర్పడితే కాబోయే సీఎం బట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనంజయ్ గౌడ్ బట్టి విక్రమార్క తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎగ్జిట్ పోల్ ప్రకారం కాంగ్రెస్ విజయం సాధిస్తుందని తెలుస్తుందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో మీరు ప్రకటించిన 6 గ్యారంటీల అమలు చేయాలని గీతా కార్మికుల సంక్షేమాని కాంగ్రెస్ ప్రభుత్వం బలోపేతం చేయాలని గీత కార్మికుల ప్రతి సమస్యని మీ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనంజయ గౌడ్ బట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల బలోపేతానికి కృషి చేస్తుందని గీతా కార్మికుల సమస్యలను తప్పక పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించారు కాంగ్రెస్ నాయకులు బట్టి విక్రమార్క కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే గౌడ సామాజిక వర్గాన్ని బలోపేతం చేస్తానని చెప్పిన బట్టి విక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ గౌడ్



## ఓటు కొరకు ప్రయాణం వాయిదా వేసుకున్న ప్రవాసీలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 1రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన ఇద్దరి యువకులు మూడపెల్లి రమేష్, ఉంగరాల ప్రవీణ్ అనే ఇద్దరు యువకులు గల్ఫ్ దేశం వెళ్లాల్సి ఉండగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి గల్ఫ్ వెళ్ళడాన్ని రెండు రోజులు పొడిగించుకొని తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లందరినీ కోరడం జరిగింది.




## పోలింగ్ బూత్ లోకి రేగా, తన బూతులు అనుచరులతో మూకుమ్మడిగా వచ్చినందుకు ప్రశ్నించిన స్థానిక మహిళలు

### మహిళలు అని చూడకుండా బూతులు తిట్టిన ఎమ్మెల్యే రేగా

### రేగాపై పలు ఆరోపణలు చేసిన మహిళలు స్వప్న, ప్రియాంకభద్రాద్రి

కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 01(వార్త మిర్రర్):పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో గురువారం పోలింగ్ బూతులోకి టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు తన అనుచరులతో ముకుమ్మడిగా రావడంతో పోలింగ్ బూతులో ఓట్లు వేస్తున్న మహిళలైన మునిగెల స్వప్న, కొమరం ప్రియాంకలు రేగాను ప్రశ్నించినందుకు అగ్రహించిన రేగా దుర్భాషలాడి బూతులు తిట్టాడని పలు ఆరోపణలు మహిళలు వెల్లడించారు. బయ్యారం క్రాస్ రోడ్ లో కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వప్న, ప్రియాంకలు మాట్లాడుతూ ..144 సెక్షన్ ఉండగా గుంపులు గుంపులుగా మీరు పోలింగ్ బూత్లకు మీ అనుచరులతో రావటం ఏమిటని ప్రశ్నించిన పాపానికి జీర్ణించుకోలేని రేగా కాంతారావు విరుచుకుపడి మహిళలని చూడకుండా తన బూటు తీసి మహిళలపై విసర పోయాడు, ఇష్టం వచ్చినట్లు తిట్టడం న్యాయమా అని మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఒక ప్రజా ప్రతినిధి ఐఉండి 144 సెక్షన్ ఉండగా పలుకుబడి ఉందని పోలింగ్ బూత్లకు వచ్చి జై రేగా, జై బి ఆర్ ఎస్ అనటం ఏమిటని నిలదీసినందుకు మింగుడు పడని రేగా కాంతారావు అక్కడున్న పోలీస్, సిఆర్పిఎఫ్ బలగాలతో గొడవకు దిగి, ఉన్నతాధికాలకు ఫిర్యాదు చేయడం కాంగ్రెస్ కార్యకర్తలను తిట్టడం, నెట్టడం ప్రజా ప్రతినిధి చేయాల్సిన లక్షణాలు కాదని ఆయనపై మహిళలు అగ్రహించారు. ఎమ్మెల్యే అండ చూసుకొని స్థానిక నాయకులు గిరిజన మహిళలని చూడకుండా ఎక్కడబడితే అక్కడ తాకి తోయడం ప్రతి ఒక్కరు చూశారని మా దగ్గర వీడియో క్లిప్పులు కూడా ఉన్నాయని, మాపై దాడి చేసిన 23 మందిపై ఎస్సీ ఎస్టీ, ఎట్రా సిటీ కేసులు స్థానిక పోలీస్ స్టేషన్లో పెట్టామని మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంజారమణ, తాటి రత్తాలు, మునిగల చుక్కమ్మ, బొగ్గం కృష్ణవేణి, తునికి శైలజ తదితర మహిళలు, స్థానిక కాంగ్రెస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపు కై కృషిచేసిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి నియోజకవర్గంలో పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపుకై ఎన్నికల ప్రచారం మొదలైన నాటి నుండి నేటి వరకు అహర్నిశలు కష్టపడి పనిచేసి పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపుకై కారు గుర్తుకు ఓటు వేయాలని కృషిచేసిన ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడి పోలీసుల వైఫల్యమే

### కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలపై విశ్వాసంతో ప్రజలు ఓట్లు వేశారు

### పది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ పరిపాలనకు చమర గీతం

### విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్

దేవరకొండ డిసెంబర్ 01 వార్త మిర్రర్ దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం కోరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాడి చేయడంలో పోలీసుల వైఫల్యమే అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ ఆరోపించారు. శుక్రవారం నాడు ఆయన క్యాంపు ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సమస్యాత్మక గ్రామాలైన కంబాలపల్లి, కోరుట్ల, చింతపల్లి మండలంలో కిష్టం పల్లిలో కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి చేయడానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని తమ ఎన్నికల ఏజెంట్ ద్వారా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి స్థానిక డీఎస్పీకి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వారి అసమర్థత వలనే కోరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులైన జాల తిలక్ రెడ్డి అతని అనుచరులపై దాడి జరిగిందని ఆయన ఆరోపించారు. స్థానిక డీఎస్పీ బీఆర్ఎస్ పార్టీకి ఏజెంట్ల మారి కానిస్టేబుల్ స్థాయికి దిగజారారని అలాగే ఎన్నికల రిటర్నింగ్ అధికారి వీఆర్వో స్థాయి పనులు చేస్తూ ఎన్నికలు సజావుగా జరగడంలో పూర్తిగా విఫలం చెందారని ఆయన ఆరోపించారు. ఈ ఎన్నికల్లో అధికార పార్టీ ధన బలం, పోలీస్ బలం, అధికార బలం, ఉపయోగించి ప్రజలను తమ వైపుకు తిప్పుకోవాలని చూసినా గాని చాలా గ్రామాల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలపై విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారని ఆయన తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని పోలీసులు బీఆర్ఎస్ పార్టీ ఏజెంట్గా వ్యవహరించారని, అటువంటి అధికారులను ఎవరిని మర్చిపోము! రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, వచ్చిన తర్వాత ఏ ఒక్క అధికారిని కూడా వదిలిపెట్టం, వారిని అధికారులపై విరుచుకుపడ్డారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ పార్టీకి కేవలం 30 నుంచి 35 సీట్లకే పరిమితం కాబోతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రోజే తొలి సంతకం 6 గ్యారెంటీలపైనే సంతకాలు పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ పరిపాలనకు త్వరలో చమర గీతం పాడనున్నట్లు ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిన నియోజకవర్గం ప్రజలందరికీ మరియు మిత్ర ప్రక్షాళన సీపీఐ, టీడీపీ, టీజేఎస్, సీపీఎం, పార్టీలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీలు నల్లగాస్ జాన్ యాదవ్, భవాని పవన్ కుమార్, పీఎసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ దొంతం సంజీవరెడ్డి, తిప్పర్తి రుక్మారెడ్డి, వున్న వెంకటేశ్వర్లు, లోకసాని శ్రీధర్ రెడ్డి, దొంతినేని రాఘవేంద్రరావు, యుగంధర్ రెడ్డి, యాసాని హనుమంత రెడ్డి, బిక్కు నాయక్, ఎండీ యూనుసు, ఉమా మహేష్, లోకసాని కృష్ణ, లెండాల మోహన్, గుర్రం నిరంజన్, ఎండీ ఉమెర్ ఖాసిం, నర్రబాలు, అంగిరేకుల గోవర్ధన్, నాగభూషణ్, కిన్నెర హరికృష్ణ, కొలుకులపల్లి రామన్, ఉప్పల శ్రీను, కొండపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే నోముల నరసింహ వర్ధంతి వేడుకలు

నిడమనూరు డిసెంబర్ 01 వార్త మిర్రర్ :బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ మాజీ శాసనసభ్యులు నోముల నరసింహయ్య వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్.ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రాంచంద్రనాయక్, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్, నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి , ఎంపీపీలు భగవాన్ నాయక్, బొల్లం జయమ్మ గుండెబోయిన కోటేష్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు పిడగం నాగయ్య, కురాకుల వెంకటేశ్వర్లు, రవి నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ కామర్ల జానయ్య, పెద్ద బోయిన శ్రీనివాస్, మైనారిటీ నాయకుడు అబ్బాస్,కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య,కో ఆప్షన్ మెంబర్ చాపల సైదులు, హైమద్ అలీ,మహిళా అధ్యక్షురాలు మాద ధనలక్ష్మి, కళావతి,గ్రామ పార్టీ అధ్యక్షులు జంగలి శ్రీనివాస్, బైరం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు..



## సాగర్ కుడి కాలువ నీటి విడుదల ఆపండి:::కృష్ణా బోర్డు

నాగార్జున సాగర్ డిసెంబర్ 01 వార్త మిర్రర్::నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి నీరు తీసుకోవడం ఆపాలని ఏపీ ప్రభుత్వాన్ని కృష్ణా బోర్డు కేఆర్ఎంబీ,ఆదేశించింది. ఈ మేరకు ఏపీ జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శికి కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి లేఖ రాశారు.అక్టోబర్ నెల కోసం అడిగిన 5 టీఎంసీల నీటిలో ఇప్పటికే 5.01 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు లేఖలో పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీ తర్వాత నీటి విడుదలపై ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి వినతి అందలేదని స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మూడు విడతల్లో నీటి విడుదలకు నిర్ణయం తీసుకున్నట్టుగా కేఆర్ఎంబీ తెలిపింది .2024 జనవరి,ఏప్రిల్ లో నీరు విడుదల చేయాల్సి ఉందని కేఆర్ఎంబీ వివరించింది.నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుండి ఐదు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం సరైంది కాదని కేఆర్ఎంబీ వివరించింది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద భారీగా పోలీసులను మోహ రించారని తెలంగాణ ఫిర్యాదు చేసినట్టుగా కేఆర్ఎంబీ తెలిపింది.అంతేకాదు నాగార్జున సాగర్ ప్రాజెక్టును ఆక్రమించారని కూడ ఫిర్యాదు చేసిన విషయాన్ని కేఆర్ఎంబీ వివరించింది. వెంటనే అటువంటి దూకుడు చర్యలు నిలిపి వేయాలని ఎపిని కోరింది.. తక్షణం తమ ఆదేశాలు పాటించాలని కోరింది..

# బిఆర్ఎస్ కార్యకర్తలకు విజ్ఞప్తి

**"బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ జడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు"**

**నిన్న జరిగిన ఎన్నికల్లో మనమే విజయం పొందుతాం.**



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 01 : ఎగ్జిట్ పోల్స్ తారుమారు అవుతాయి. ఎంత కాంగ్రెసు గాలి వీచినా వారికి 40 స్థానాలు రావటం ఎక్కువే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏ ఎన్నికలలో తెలంగాణ ప్రాంతంలో ఎప్పుడూ 20,30 స్థానాలు గెలువ లేదు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గెలిచిన సమయంలో కాంగ్రెసుకు 43 స్థానాలు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికల్లో సంక్షేమ పథకాల ఓట్లు రైతులు, పెన్షన్ దారులు, ఇతర లబ్ధి దారులు మనకే వేశారు. తప్పకుండా మనమే గెలుస్తున్నాం. ఆలేరులో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మేడం కనీసం పది వేల పైన మెజారిటీతో గెలుస్తుంది. కార్యకర్తలు ధైర్యంగా వుండండి. విజయ ఢంకా వినుటకు సిద్ధంగా వుండండి అంటున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆత్మకూరు(ఎం) మాజీ జడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన భాజపా మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 01 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని కూరేళ్ళ గ్రామానికి చెందిన గనగాని స్వామి అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి.ఆయన ఆర్థిక సహాయంగా 5000/- వేల రూపాయలు,బిజెపి కూరెళ్ళ గ్రామ శాఖ అధ్వర్యంలో 5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యుడు సుదగాని శ్రీహరి బిజెవైఎం ప్రధాన కార్యదర్శి కందుల సంతోష్,బూత్ అధ్యక్షులు నిమ్మల నరసయ్య, నార్కట్ పల్లి సహదేవ్, సీనియర్ నాయకులు బూరుగు నరసయ్య, బోయిని నాగరాజు, బోయిని మచ్చగిరి, అచ్చంతల యాదయ్య, బూరుగు పాండు, బోయిన్ సాయి, బోయిని హరికృష్ణ తదితదరులు పాల్గొన్నారు.



## ఆదివారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్: ఈసీ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 01 : తెలంగాణ డిసెంబర్ 3న జరిగే ఎన్నికల కౌంటింగ్కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీఈవో వికాస్రాజ్ తెలిపారు. 'ఎల్లుండి ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలవుతుంది. 8.30 గంటలకు ఈవీఎం ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తాం. ఉదయం 10 గంటల సమయంలో తొలి ఫలితం రావొచ్చు. ఇందుకోసం 49 కేంద్రాలు అందుబాటులో ఉంచాం. ఇవాళ, రేపు కౌంటింగ్పై అధికారులతో సమీక్షలు చేస్తాం' అని వెల్లడించారు.




## ప్రతి మనిషి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

భీమదేవరపల్లి వార్త మిర్రర్ ప్రతినిధి 1 డిసెంబర్ : భీమదేవరపల్లి ప్రతి మనిషి తన ఆరోగ్యం పొట్లపాలు జాగ్రత్తలు తీసుకోవాలని అవసరం ఉందా అని ఏకేవీఆర్ కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ అన్నారు ప్రపంచ ఎయిడ్స్ అవగాహన దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జూనియర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో పాటు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నేటి ప్రపంచ స్మార్ట్ ఫోన్ కి బానిసలై భవిష్యత్తును అంధకారంలో చేసుకుంటున్నారని ఆయన అన్నారు

## ఓటర్లను ప్రలోభాలకు గురిచేసింది ఏవ్వరు?

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 01 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం నవంబరు 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు జరిగిన ప్రచారంలో ఓటర్లకు వివిధ పార్టీల నాయకులు డబ్బులు పంపిణీ చేసినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్1500/-లు, కాంగ్రెసు 1000/-లు,బిజెపి 500/-లు పంపిణీ చేసినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కొంత మంది నాయకులు పంచుమని ఇచ్చిన డబ్బులను ఉంచుకుని అభ్యర్థులకు ఓటర్లకు పంచినట్లుగా నమ్మించి వారి నమ్మకానికి షాక్ ఇచ్చిన బడా, చోటా, గల్లీలీడర్లు డబ్బులు ఇవ్వలేదని లబోదిబో అంటున్న గల్లిల వాసులు, గ్రామ వాసులు. అభ్యర్థుల నమ్మకాన్ని వమ్ము చేసిన గ్రామాల్లోని నాయకులు. స్థానిక సంస్థలకు జరిగే ఎలక్షన్లలో ఏ మొఖం పెట్టుకుని వస్తారో రాని చూద్దాం అంటున్న ఓటరు మహాశయులు.

# కోరుట్లలో జరిగిన సంఘటన కాంగ్రెస్ నాయకుల దౌర్జ్యానికి నిదర్శనం

**కాంగ్రెస్ నాయకులకు,**

**ఆ పార్టీ కార్యకర్తలను హెచ్చరిస్తున్నాయి**

**విలేకరుల సమావేశంలో**

**బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,రవీంద్ర కుమార్**



దేవరకొండ డిసెంబరు 01 వార్త మిర్రర్ : చందంపేట మండలం కోరుట్ల లో జరిగిన సంఘటన కాంగ్రెస్ నాయకుల దౌర్జ్యానికి నిదర్శనం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ......కాంగ్రెస్ కు చెందిన వ్యక్తి జాలే నర్సిహ్మారెడ్డి కొంత మందికి మందు తాపించి సర్పంచ్ మీద హత్యా యత్నం ప్రయత్నం చేశారు అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ కు చెందిన వ్యక్తి జాలే తిలక్ అనుచరులతో గ్రామం పై దాడి చేయడంతో కోరుట్ల గ్రామస్థులు సర్పంచ్ ను కాపాడుకున్నారు అన్నారు.ఒక ఊరు నుండి వెళ్లి ఇంకో ఊరు పై దాడి చేయడం సరైన విధానం కాదు అని ఆయన తెలిపారు.ఇలాంటి నీచమైన సంస్కృతి ఎప్పుడు చూడలేదు అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారంలో మాట్లాడిన మాటలు నిజం చేస్తున్నారు అని ఆయన అన్నారు.ఎవరైనా తప్పు చేసినా..ఆవేశపడుతున్నా నాయకులు సర్దిచెప్పలి..సరిచేయాలి అని ఆయన తెలిపారు.మా పార్టీ వారు తిరగబడితే అన్ని గ్రామాల్లో మీకు తగిన బుద్ధి చెబుతారు,కాంగ్రెస్ నాయకులకు, ఆ పార్టీ కార్యకర్త లను హెచ్చరించారు.కాంగ్రెస్ నైజం.. రౌడీ ఇజం అని ఆయన తెలిపారు.మొగుడిని కొట్టి మొగసాల ఎత్తినట్లు కాంగ్రెస్ అభ్యర్థి బాలునాయక్ మాట్లాడుతున్నడు అని ఆయన అన్నారు.ఇంత అరాచకం ఎప్పుడు చూడలేదు.. అని ఆయన తెలిపారు.రేపటి నుండి ఇంకా దాడులు చేస్తరు అని ఆయన తెలిపారు.ఈ విలేకరులతో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# మేడ్చల్ నియోజకవర్గం నీదా నాదా

**అభ్యర్థుల మల్లగుల్లాలు.. గెలుపుపై ఎవరి ధీమా వారిదే**





జవహర్ నగర్,కీసర మండలాలే కీలకం మేడ్చల్ జిల్లా ప్రతినిధి,వార్తా మిర్రర్, డిసెంబర్01:మేడ్చల్ నియోజకవర్గం నీదా నాదా అని అభ్యర్థులు మల్ల గుల్లాలు పడుతున్నారు. గెలుపుపై ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్,కీసర మండలాల ఓటర్ల తీర్పే కీలకం కానుంది.దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్కు అనుకూలంగా ఉంటే నాగారం మున్సిపాలిటీ బిఆర్ఎస్కు అనుకూలంగా ఉందని స్థానిక నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.మేడ్చల్,షామీర్ పేట మండలాల్లో టఫ్ ఫైట్ ఉంటుందని,రమారమి ఇద్దరికీ సమానంగా ఓట్లు వస్తాయని అంటున్నారు. ఘట్కేసర్ మండలంలో కాంగ్రెస్ పట్టు సాధిస్తుందని పలువురు రాజకీయ నాయకులు విశ్లేషిస్తున్నారు.మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరికతో రాజకీయ ముఖచిత్రం మారిందని గెలుపు ఓటములను ప్రభావితం చేసింది అంటున్నారు.బిజెపి ఒకరోజు ముందు అభ్యర్థిని ప్రకటించి మరుసటి రోజు చివరి నిమిషంలో మరో అభ్యర్థిని ప్రకటించింది. నియోజకవర్గంలో బిజెపి తన ఓటు బ్యాంకును కాపాడుకోగలిగిందే తప్ప పెంచుకోలేక పోయిందంటున్నారు.బిజెపికి గత ఎన్నికల్లో వచ్చిన ఓట్లు సైతం ఈసారి రాకపోవచ్చు అని పోటీ కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ మధ్యలో నడిచిందని వివరించారు. ఎగ్జిట్ పోల్స్ సర్వేల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వవ్యతిరేక పవనాలు,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి మూడు ఎన్నికల్లో దాఖలు చేసిన మూడు అఫిడవిట్లపై జరిగిన రచ్చ రచ్చ కాస్త కాంగ్రెస్ పార్టీకి అనుకూలించిందని అంటున్నారు.ఏది ఏమైనాప్పటికీ మేడ్చల్ నియోజకవర్గం కాస్త హాట్ టాపిక్ గా నిలిచింది.బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎవరు గెలిచినా స్వల్ప మెజార్టీతో గెలుస్తారని అన్నారు.

# 18 నుంచి 22 సీట్లు గెలుస్తాం

**బీజేపీ నేతల ఆశాభావం**

**ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో 10 నుంచి 12 సీట్లు**

**గ్రేటర్ హైదరాబాద్‌లో 4, రంగారెడ్డి, వరంగల్, మెదక్ జిల్లాల్లో ఒకట్రెండు**

**సీట్ల గెలుపుపై ముఖ్యనేతల ధీమా.. పోలింగ్ శాతం పెరగడంపై సంతృప్తి**



హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో 18 నుంచి 22 సీట్ల వరకు గెలుస్తామని బీజేపీ నేతలు ఆశాభావంతో ఉన్నారు. పార్టీ బలంగా ఉన్న ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో 10 నుంచి 12, అలాగే గ్రేటర్ పరిధిలో 4, రంగారెడ్డి, వరంగల్, మెదక్ జిల్లాల్లో ఒక్కొక్క సీటు గెలుపుపై బీజేపీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తుండడం గమనార్హం. కొన్ని నియోజకవర్గాల్లోని వివిధ పోలింగ్ బూత్‌లలో గురువారం రాత్రి దాకా పోలింగ్ కొనసాగడంతో ఆయా ప్రాంతాల నుంచి పార్టీ కార్యాలయానికి సమాచారం ఆలస్యంగా చేరింది. క్షేత్రస్థాయి సమాచారం, పార్టీ నాయకుల నుంచి సేకరించిన వివరాల ప్రకారం ముఖ్యనేతలు పార్టీ గెలిచే స్థానాలపై ఈ అంచనాకు వచ్చినట్లు చెపుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బీజేపీ ముఖా ముఖిగా పోటీపడుతున్న సీట్లతో పాటు, ఈ మూడుపార్టీల మధ్య త్రిముఖ పోటీ నెలకొన్న నియోజకవర్గాల్లో కొన్నిచోట్ల అనూహ్య ఫలితాలు వస్తాయని గట్టిగా నమ్ముతున్నారు. కనీసం 25 నుంచి 30 సీట్లలో గట్టి పోటీనివ్వడంతో పాటు, పార్టీ బలంగా ఉన్న చోట్ల ఓటింగ్ శాతం పెరగడం ద్వారా 15 నుంచి 20 శాతం దాకా బీజేపీ ఓటింగ్ శాతం నమోదు చేస్తుందని విశ్వసిస్తున్నారు. కాగా, పార్టీ అభ్యర్థులు పోటీ చేసిన 111 నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం పెరగడం, ఇతర సానుకూల అంశాలపై నేతలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే గురు, శుక్రవారాల్లో వివిధ సర్వే సంస్థలు వెల్లడించిన ఎగ్జిట్‌పోల్స్ ఫలితాల్లో బీజేపీకి అంతగా సానుకూలత కనిపించకపోవడం పట్ల పార్టీ శ్రేణుల్లో కొంత నిరుత్సాహం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఆదివారం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అధికారికంగా వెలువడ్డాక వాస్తవ పరిస్థితిని బేరీజు వేయాల్సి ఉంటుందని పార్టీ ముఖ్యనేతలు చెబుతున్నారు.




# రూ.624 కోట్లు కట్టాలి

**సత్యం కేసులో సెబీ తాజా ఆదేశాలు**

**రామలింగ రాజు, మరో ఐదుగురికి నోటీసులు**

న్యూఢిల్లీ, డిసెంబర్ 1: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సత్యం కంప్యూటర్ సర్వీసెస్ కుంభకోణం కేసులో మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. తాజా ఆదేశాలు జారీ చేసింది. మునుపటి ఆ కంపెనీ వ్యవస్థాపకుడు రామలింగ రాజుతోపాటు మరో నలుగుర్ని, ఓ సంస్థను రూ.624.09 కోట్లు చెల్లించాలంటూ ఆదేశించింది. అంతేగాక 2009 జనవరి 7 నుంచి ఇప్పటిదాకా 12 శాతం వార్షిక వడ్డీతో ఈ మొత్తాన్ని ఇవ్వాలంటూ గురువారం జారీ చేసిన 96పేజీల ఆర్డర్‌లో బీ రామలింగ రాజు, బీ రామరాజు, బీ సూర్యనారాయణ రాజు, వీ శ్రీనివాస్, జీ రామకృష్ణలతోపాటు ఎస్ఆర్ఎస్ఆర్ హోల్డింగ్స్ కంపెనీకి సెబీ స్పష్టం చేసింది. 2018 అక్టోబర్, నవంబర్‌లో 12 శాతం వార్షిక వడ్డీతో రూ.840.15 కోట్లు చెల్లించాలని సెబీ ఇచ్చిన ఆదేశాలను రామలింగ రాజుసహా ఆరుగురు సవాల్ చేశారు. దీంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో శాట్.. మళ్లీ లెక్కించి తాజా ఆదేశాలివ్వాలంటూ సెబీని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే సెబీ కొత్త ఆర్డర్ ఇచ్చింది. అలాగే 45 రోజుల్లోగా చెల్లించాలన్నది. దీంతో ఈ కేసు లో చెల్లించాల్సిన మొత్తం దాదాపు రూ.1, 747.5 కోట్లకు చేరింది. ఇందులో రూ.1,123 కోట్లు వడ్డీనే కావడం గమనార్హం. 2009 జనవరి 7న ఈ స్కాం వెలుగులోకి వచ్చింది. అకౌంట్స్‌లో భారీ అవకతవకలున్నాయి.




## హుస్నాబాద్ నేటి నుంచి నూతన మద్యం పాలసీ

భీమదేవరపల్లి వార్త మిర్రర్ ప్రతినిధి 1 డిసెంబర్ : భీమదేవరపల్లి నేటి నుంచి నూతన మద్యం పాలసీ అమల్లోకి రానుంది ప్రభుత్వ మూడు నెలల క్రితం ఎందుకు వేసింది మండలం వ్యాప్తంగా నాలుగు మద్యం దుకాణంలో కష్టం నాలుగో తేదీ నుంచి 16వ తేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానించింది 20 నా లక్కీ డ్రాప్ ద్వారా దుకాణాలను కేటాయించారు దీంతో శుక్రవారం నాడు మంచి రోజు కావడం నూతన మధ్యన దుకాణాల తెరవడం జరిగింది ఈ ఏడాదైనా అక్రమ సిట్టింగ్ బెల్ట్ షాపుల బంగారం నిర్మూలించాలని ప్రజలు కోరుతున్నారు

## జేఎస్‌డబ్ల్యూతో ఎస్ఏఐసీ జత

న్యూఢిల్లీ: చైనా ఆటో రంగ దిగ్గజం ఎస్ఏఐసీ మోటార్.. దేశీ మెటల్ రంగ దిగ్గజం జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌తో చేతులు కలిపింది. తద్వారా భాగస్వామ్య కంపెనీ(జేవీ)ని ఏర్పాటు చేయనుంది. ఈ జేవీ దేశీయంగా ఎంజీ మోటార్ ట్రాన్స్‌ఫార్మేషన్‌తోపాటు.. వృద్ధికి సహకరించనుంది. లండన్‌లో జరిగిన వాటా కొనుగోలు ఒప్పందం ప్రకారం జేవీలో జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ 35 శాతం వాటాను పొందనున్నట్లు తెలుస్తోంది. దేశీ వినియోగదారునిపై దృష్టితో నవతరం టెక్నాలజీ, ప్రొడక్టుల ద్వారా మొబిలిటీ సొల్యూషన్స్ అందించేందుకు జేవీకి ఎస్ఏఐసీ మద్దతివ్వనుంది. అయితే కొత్తగా ఏర్పాటు చేయనున్న జేవీలో జేఎస్‌డబ్ల్యూ 35 శాతం వాటా తీసుకోనుందా లేక ఎస్ఏఐసీ మోటార్ సొంత అనుబంధ సంస్థ ఎంజీ మోటార్ ఇండియాలో పొందనుందా అనే విషయంపై రెండు కంపెనీల నుంచీ స్పష్టతలేకపోవడం గమనార్హం. ఒకప్పటి బ్రిటిష్ బ్రాండ్ ఎంజీ మోటార్‌ను ప్రస్తుతం షాంఘై దిగ్గజం ఎస్ఏఐసీ మోటార్ సొంతం చేసుకుంది. కాగా.. రానున్న ఐదేళ్ల కాలపు ప్రణాళికలో భాగంగా దేశీ కంపెనీలకు 2%--%4 ఏళ్లలో మెజారిటీ వాటాలను ఆఫర్ చేయనున్నట్లు ఎంజీ మోటార్ ఇండియా ఈ ఏడాది మొదట్లో ప్రకటించింది.


## సలాడ్‌లో మనిషి వేలు.. రెస్టారెంట్‌కు వెళ్లిన మహిళకు భారీ షాక్!



·న్యూయార్క్ నగరంలోని చాప్ట్ రెస్టారెంట్‌లో ఏప్రిల్‌లో ఘటన
తాను మనిషి వేలు నమిలిన విషయం గుర్తించి దిమ్మెరపోయిన ·స్టమర్
రెస్టారెంట్ నుంచి పరిహారం కోరుతూ తాజాగా కోర్టులో కేసు

ోగ్య కిరణం : అమెరికాలో ఓ మహిళకు షాకింగ్ అనుభవం ురైంది. రెస్టారెంట్‌లో ఆర్డరిచ్చిన సలాడ్‌లో మనిషి వేలు ందన్న విషయం గుర్తించిన ఆమె చివరకు రెస్టారెంట్ ాజమాన్యంపై కోర్టుకెక్కింది. న్యూయార్క్ నగరంలో ఈ ఃటన వెలుగులోకి వచ్చింది. గ్రీన్ విచ్‌కు చెందిన యాలిసన్ జీ ఏప్రిల్ 7న న్యూయార్క్‌లోని ప్రముఖ చాప్ట్ రెస్టారెంట్‌కు ్లి సలాడ్ ఆర్డరిచ్చింది. అయితే, సలాడ్ తింటున్న ఆమె ను మనిషి వేలును నమిలిన విషయాన్ని గుర్తించి మ్మెరపోయింది. ఈ క్రమంలోనే, ఆమె రెస్టారెంట్‌పై కోర్టులో ు దాఖలు చేసింది. కేసు వివరాల ప్రకారం, ఘటనకు ుందురోజు రెస్టారెంట్ సిబ్బందిలో ఒకరు కూరలు ుగుతుండగా ప్రమాదవశాత్తూ అతడి వేలు తెగింది. వెంటనే క్కడున్న వారు బాధితుడిని ఆసుపత్రికి తరలించారు. ఈ మంలో తెగిపడిన వేలు కూరగాయల్లో ఉండిపోవడంతో ·వరకు అది సలాడ్‌లో కలిసింది. కాగా, స్థానిక ఆరోగ్య ·భాగం అధికారులు రెస్టారెంట్‌పై ఇప్పటికే జరిమానా ·ఫించారు. అయితే, ఘటన కారణంగా తనకు శారీరక, ·నసిక సమస్యలు వచ్చాయని బాధితురాలు తన పిటిషన్‌లో ·ర్కొంది. తనకు రెస్టారెంట్ చెయిన్ నిర్వాహకులు నగదు ·పంలో పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది. ఈ ·ిణామంపై రెస్టారెంట్ నిర్వాహకులు ఇంకా స్పందించాల్సి ·ంది.

## జాగ్రత్త... ఉప్పుతో మధుమేహం వస్తోంది!!




ఆరోగ్య కిరణం : షుగరు అనగానే బరువు ఎక్కువగా ఉండటం, జీవనశైలి అంతా బద్ధకంతో ఉండటం, కుటుంబంలో ఎవరికైనా షుగరు ఉండటం, కాలేయానికి కొవ్వు పట్టడం వంటివే గుర్తుకొస్తాయి. వీటికి అదనంగా ఉప్పు వాడేవారికి కూడా షుగరు వస్తోంది. అమెరికాలోని టులానే యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. షుగరు రాకూడదు అని కోరుకుంటుంటే.. అదనంగా ఉప్పును వాడటం మానుకోవాలి. ఉప్పువల్ల మధుమేహం ముప్పు పెరుగుతున్నట్లు తేలింది. దాదాపు నాలుగు లక్షల మంది ఆహారపు అలవాట్లను పరిశీలించిన తర్వాత ఈ విషయాన్ని గుర్తించారు. అసలు ఉప్పు వేసుకోనివారు, అప్పుడప్పుడు ఉప్పు వేసుకునేవారు, ప్రతిసారీ ఉప్పు ఎక్కువగా వాడేవారిని పరిశీలించగా తినే ప్రతిసారీ ఉప్పు వేసుకునేవారికి మధుమేహం వచ్చే అవకాశాలున్నట్లు తేలింది. ఉప్పును తక్కువగా వాడుతుంటే గుండెజబ్బు, అధిక రక్తపోటు ముప్పుండదు. ఉప్పు తక్కువగా వాడటంవల్ల టైప్2 డయాబెటిస్ ముప్పును తగ్గిస్తోందని యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్లు చెబుతున్నారు. బ్రిటన్ నేషనల్ హెల్త్ సర్వీస్‌లో నమోదైనవారి ఆరోగ్య సమాచారాన్ని విశ్లేషించారు. అరుదుగా ఉప్పు తినేవారికి షుగరు ముప్పు కేవలం 13 శాతమే ఉంటోంది. కొన్నిసార్లు వేసుకునేవారికి 20 శాతం, ప్రతిసారీ ఉప్పు వేసుకునేవారికి 39 శాతం షుగరు వచ్చే ముప్పు కనపడుతోంది. ఉప్పుతో షుగరు వచ్చే ముప్పు రోజురోజుకూ పెరుగుతోంది. దీనికి కారణం ఏమిటనేది స్పష్టంగా తెలియరావడంలేదు. ఎక్కువెక్కువ తినడం కూడా ఒక కారణం కావొచ్చని భావిస్తున్నారు. ఊబకాయం ఉన్నవారిలో, కణ అంతర్గత వాపు ప్రక్రియ మరింత పెరుగుతున్నట్లు తేలింది.

## ముగ్గురు తెలుగోళ్లు.. అమెరికాలో చేసిన ఆరాచకం తెలిస్తే షాకే

అగ్రరాజ్యం అమెరికాలో ఒక దారుణ ఉదంతం వెలుగు చూసింది. ఒళ్ల జలదరింపే కాదు.. వికారం కలిగించే ఈ దారుణానికి పాల్పడింది ముగ్గురు తెలుగువారుగా చెబుతున్నారు. ఒక వ్యక్తిని అక్రమంగా నిర్బంధించటం.. బానిస కంటే దారుణంగా ట్రీట్ చేయటం.. ఈ వేధింపులు ఏకంగా ఏడు నెలలుగా సాగుతుండటం చూస్తే.. ఇదెక్కడి పైశాచికత్వం అనుకోకుండా ఉండలేం. సంచలనంగా మారిన ఈ ఉదంతంలోకి వెళితే.. మిస్సోరి రాష్ట్రంలోని సెయింట్ లూయిస్ నగర పరిధిలోని ఒక రెస్టారెంట్ కు స్థానిక వ్యక్తి ఒకరు వెళ్లారు. అతడికి బాధిత యువకుడు అనుమానాస్పదంగా కనిపించాడు. దీంతో.. ఆ వ్యక్తి కాస్త చొరవ తీసుకొని బాధిత వ్యక్తి వద్దకు వెళ్లి కలిసి.. ఏదైనా సమస్య ఉంటే తనకు తెలియజేయాలని కోరాడు. అవసరమైతే ఫోన్ చేయాలని చెబుతూ.. తన ఫోన్ నెంబరు ఇచ్చాడు. ఆ తర్వాత ఆ వ్యక్తికి.. బాధిత వ్యక్తి నుంచి ఫోన్ తో పాటు.. వాట్సాప్ లో తాను ఎదుర్కొంటున్న నరకాన్ని తెలియజేశాడు. తనను ముగ్గురు నరరూప రాక్షసులు ఏడునెలలుగా నరకాన్ని చూపిస్తున్న వైనాన్ని చెప్పుకున్నాడు. ఆ ముగ్గురు తనను బంధించి తీవ్రంగా హింసిస్తున్నట్లుగా తెలియజేశాడు. తనను శారీరకంగా.. మానసికంగా హింసిస్తున్న ముగ్గురి పేర్లను తెలియజేశాడు. ఈ ముగ్గురు తెలుగువాళ్లే కావటం గమనార్హం. వీరి పైశాచికత్వం గురించి తెలుసుకున్న సదరుస్థానిక వ్యక్తి షాక్ తిని.. వెంటనే ఆ సమాచారాన్ని పోలీసులకు అందించాడు దీంతో రంగంలోకి దిగిన పోలీసులు బాధిత వ్యక్తిని ఉంచిన ఇంటికి వెళ్లారు. అయితే.. పోలీసుల్ని ఇంట్లోకి రానిచ్చేందుకు ప్రధాన నిందితుడు అతని సహచరులు ఒప్పుకోలేదు. దీంతో.. బాధితుడే తనంతట తానే బయటకు పరిగెత్తుకుంటూ వచ్చి తనను రక్షించాలని పోలీసుల్ని వేడుకున్నాడు. దీంతో.. పోలీసులు అలెర్టు అయి.. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో బాధిత వ్యక్తి నుంచి తెలుసుకున్న సమాచారంతో షాక్ తిన్నారు. 2023 ఏప్రిల్ నుంచి దాదాపు ఏడు నెలలకు పైనే తనను ముగ్గురు తీవ్రంగా హింసించేవారని వాపోయాడు.




ప్రతిరోజు పీవీసీ పైపులు.. ఇనుప రాడ్లు.. విద్యుత్ వైర్లతో చావబాదేవారని.. అలా బాధితుడ్ని కొడుతుంటే.. దెబ్బలకు తాళలేక విలవిలాడుతుంటే చూస్తూ ఆనందించేవారని వెల్లడైంది. నిందితుల రాక్షసకాండతో బాధితుడి తల నుంచి కాలి వరకు అతడి శరీరంలోని ప్రతి భాగంలోనూ దెబ్బలు.. గాయాలు ఉన్నట్లుగా గుర్తించారు. ఏడు నెలల వ్యవధిలో 30కేజీల మేర బరువు తగ్గిన వైనాన్ని తెలుసుకొని విస్మయానికి గురయ్యే పరిస్థితి. 20 ఏళ్ల బాధిత వ్యక్తి అమెరికాకు ఎలా వచ్చాడు? ఎవరు తీసుకొచ్చారు? ఎలా తీసుకొచ్చారన్న విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. బాధిత వ్యక్తి చేత ఇంట్లో పని మొత్తం చేయించటంతో పాటు.. ప్రధాన నిందితుడు ప్రతి రోజూ రెండు గంటల పాటు మసాజ్ చేయించుకునేవాడని తేలింది. వారు చెప్పినట్లుగా పనులు చేయకపోతే.. తీవ్రంగా హింసించేవారు. రోజులో మూడు గంటల పాటు మాత్రమే నిద్రపోయేందుకు అవకాశం ఇచ్చేవారని.. బేస్ మెంట్ లో పడుకునేందుకు అనుమతి ఇచ్చేవారని తేలింది. ఇదంతా ఒక ఎత్తు అయితే.. ప్రధాన నిందితుడు ఇంట్లో లేనప్పుడు.. మిగిలిన ఇద్దరు ఇంటికి వచ్చి అతడిపై శారీరక దాడికి పాల్పడి.. అదంతా సీసీ కెమేరాల ద్వారా లైవ్ లో చూపించేవారని తేలింది. నిందితుల చర్యలతో తీవ్రంగా నీరసించిపోయిన బాధితుడ్ని ఆసుపత్రిలో చేర్చి చికిత్స చేయిస్తున్నారు. ఈ ఉదంతం బయటకు రావటంతో భారతీయ ఎన్ఆర్ఐలు షాక్ తింటున్న పరిస్థితి. ఈ వ్యవహారంపై పోలీసులు సీరియస్ గా ఉన్నట్లుగా చెబుతున్నారు.

## మీది తెనాలి.. మాది తెనాలి.. రైల్వే జాబ్స్ లో దుబాయ్ లోలా భారీ మోసం

మీరు దుబాయ్ శీను సినిమా చూశారా..? అందులో రవితేజ గ్యాంగ్ ను దుబాయ్ లో ఉద్యోగాల పేరిట వేణుమాధవ్ మోసం చేసిన సీన్ గుర్తుందా..? లేదంటే, తెనాలిలో జరిగిన ఈ మోసం గురించి తెలుసుకోండి చాలు.. మొత్తం అర్థమైపోతుంది. అచ్చం సినిమాల్లో చూపించినట్లుగా జరిగిన ఉద్యోగాల మోసం ఇది. అదేదో సినిమాలో చెప్పినట్ల మీకు ఉద్యోగం బంకులో కావాలా? జింకులో కావాలా? అంటూ సాగిన వంచన ఇది. ఎంపిక ప్రక్రియ చాలా క్లిష్టంగా ఉండే రైల్వేలో కొలువులని చెప్పి.. నిలువునా ముంచిన ఉదాహరణ ఇది. అది కూడా టికెట్ కలెక్టర్ (టీసీ) ఉద్యోగం అని చెప్పి.. నకిలీ గుర్తింపు కార్డులు కూడా రూపొందించి.. వారితో శిక్షణ పేరిట కేసులు రాయిస్తుండడం గమనార్హం. తెలంగాణలోని వరంగల్ జిల్లా వాసులు కల్యాణ్, గణేష్. ప్రవీణ్ ది మహబూబాబాద్. డిగ్రీ వరకు చదివిన వీరంతా నిరుద్యోగులుగా ఉన్నారు. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన సాయిప్రసాద్ పరిచయమయ్యాడు. రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి నమ్మబలికాడు. రూ.లక్షల్లో వసూలు చేశాడు. అయితే.. అసలు ఉద్యోగాలే లేవు. కానీ, టీసీ జాబ్ వచ్చినట్లు నమ్మించాడు. నకిలీ ఐడీ కార్డులు రూపొందించాడు. విషయం ఏమంటే.. వీరికి టీసీలు విధించే జరిమానాల తాలూకు సంబంధించి పుస్తకాలూ ఇచ్చాడు. ఇంకేం తమకు ఉద్యోగాలు వచ్చాయని నమ్మిన యువకులను ట్రైనింగ్ అంటూ విజయవాడ-ఒంగోలు మధ్య రైళ్లలో తిరుగుతూ రోజుకో మూడు కేసులు రాయాలని సూచించాడు సాయిప్రసాద్. కేసులు రాసిన డబ్బా దళారీకే. ముగ్గురు తెలంగాణ యువకులు టీసీల పేరిట రైళ్లలో తిరుగుతూ టికెట్ లేని ప్రయాణికులకు కేసులు రాస్తుండగా.. టీటీ రాజేష్ కంటపడింది. చీరాలలో వారి గుట్టురట్టయింది. రైల్వే పోలీసులు విచారణ జరుపుతున్నారు. స్టేషన్‌లో అదుపులోకి తీసుకుని విచారించగా ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. గమనార్హం ఏమంటే.. ముగ్గురు తెలంగాణ



యువకులు కేసులు రాయగా వచ్చిన డబ్బును సైత దళారీ సాయిప్రసాద్ కే ఇవ్వడం. అయితే, వీరిలో టీటీఈ రాజేష్ కు పట్టుబడింది గణేష్. చీరాల స్టేషన్‌లో కేసులు రాస్తుండగా అనుమానం వచ్చి ప్రశ్నించారు. గణేష్ పొంతన లేని సమాధానాలు చెప్పారు. చివరకు విషయాన్ని రైల్వే పోలీసుల పరిశీలనకు తీసుకెళ్లారు. గణేష్ ను అదుపులోకి తీసుకుని.. అతడు తెలిపిన వివరాల ఆధారంగా మిగతా ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. అమాయకులు బలి.. దొరకని దళారీ.. తెలంగాణకు చెందిన ముగ్గురు యువకులు రైల్వే పోలీసులకు పట్టుబడి.. జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టుకోగా, దళారీ సాయిప్రసాద్ మాత్రం దొరకలేదు. అతడి కోసం గాలిస్తున్నారు. సాయిప్రసాద్ ఒక్కడే కాక.. మరికొందరు నకిలీ టీసీలు కూడా ఉన్నారనే కథనాలు వస్తున్నాయి. కాగా, ముగ్గురు యువకులు నిజమే చెబుతున్నారా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. టీసీ ఉద్యోగాలంటే నమ్మి డబ్బులు ఇవ్వడం.. ట్రైనింగ్‌లో భాగంగా జరిమానాలు వసూలు చేసి తెమ్మంటే నమ్మడమే దీనికి కారణం. పలు అనుమానాల నేపథ్యంలో ఇదొక ఆర్గనైజ్డ్ క్రైమ్ కావొచ్చని అనుమానిస్తున్నారు. దర్యాప్తు పూర్తయితే కానీ అసలు విషయాలు తేలేలా లేవు.

## ఉద్యోగం చేస్తున్న అందమైన భార్య మీద డౌట్, ఇంట్లో కాపాల ఉన్నాడు. అయితే ఏం జరిగిందంటే ?



వారిద్దరూ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అయితే కొన్ని నెలల క్రితం ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త తనను చిత్రహింసలకు గురి చేస్తున్నాడని, తన గోడు ఎవరితో చెప్పుకోవాలని భార్య ఆవేదన చెందింది. ఇదే సందర్భంలో అందమైన భార్యకు అక్రమ సంబంధం ఉందని భర్తకు అనుమానం మొదలైయ్యింది. అయితే గొడవలు తారాస్థాయికి చేరడంతో భార్యను కత్తితో పొడిచి చంపేసిన భర్త అతను కూడా ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. పేదరికంలో పుట్టి పెరిగిన శ్వేతా అనే యువతి చాలా తెల్లగా, సన్నగా అందంగా ఉంటుంది. కర్ణాటకలోని కొడగు-మైసూరు జిల్లాల సరిహద్దు గ్రామమైన ముల్లుసోగెకు చెందిన భాగ్య పెద్ద కూతురు ఈ శ్వేతా. శ్వేతా ఇంటర్ వరకు చదువుకుంది. తరువాత తల్లికి ఆర్థికంగా సహాయం చెయ్యాలని అనుకున్న శ్వేతా డిగ్రీ కాలేజ్ లో చేరకుండా కొడగులోని కుశాలనగర్‌లోని ఓ ప్రైవేట్ గార్మెంట్స్ లో ఉద్యోగంలో చేరింది. ముత్తినముల్లుసోకు గ్రామంలో శ్వేతా దూరుపు బంధువులు చాలా మంది నివాసం ఉంటున్నారు. శ్వేతా దూరపు బంధువు అయిన ప్రసన్న అనే యువకుడు ఓ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో పనిచేశాడు. శ్వేతా అందం చూసి ఫిదా అయిన ప్రసన్న ఆమె వెంట తిరిగి తనను ప్రేమించాలని చెప్పాడు. కొంతకాలం బంధువు ప్రసన్నతో స్నేహంగా ఉన్న శ్వేతా తరువాత అతని ప్రేమలో పడింది. పెళ్లి చేసుకుంటే కట్నకానుకలు ఇవ్వాల్సి ఉంటుందని, అయితే బంధువు ప్రసన్నను పెళ్లి చేసుకుంటే అలాంటి కట్నం ఇవ్వనసరం లేదని శ్వేతా అనుకుంది. కొంతకాలం తరువాత శ్వేతా కూడా దూరపు బంధువు ప్రసన్నను ప్రేమించడం మొదలుపెట్టింది. ఏడాదిన్నర క్రితం తల్లి భాగ్యను ఒప్పించిన శ్వేతా ఆమె ప్రియుడు ప్రసన్నను వివాహం చేసుకుంది. వివాహం చేసుకున్న తరువాత భార్య శ్వేతాను ప్రసన్న చాలా బాగా చూసుకున్నాడు. అయితే రానురాను అందంగా ఎర్రగా, నాజుకుగా ఉన్న భార్య శ్వేతా మీద ప్రసన్నకు అనుమానం మొదలైయ్యింది.

## చిత్రం.. విచిత్రం ! ఆశ్చర్యం







## ఫిష్ బిర్యానీ ఆర్డర్ చేస్తే అదనపు ప్రొటీన్ కోసం చచ్చిన బొద్దింకను కూడా పంపారు.. జొమాటో యూజర్‌కు వింత అనుభవం!



ఫుడ్ డెలివరీ యాప్‌లు పెరిగిన తర్వాత రెస్టారెంట్ల నుంచి ఆహారం తెప్పించుకోవడం చాలా సర్వసాధారణంగా మారింది. నిమిషాల్లో డెలివరీ చేసి ఆకలి తీర్చే జొమాటో, స్విగ్గీ వంటివాటిపై జనం మనసు పారేసుకుంటున్నారు. బ్యాచిలర్లే కాదు.. అప్పుడప్పుడు ఇంటిల్లిపాదీ ఆహారాన్ని ఆర్డర్ చేసుకుంటూ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే, కొన్నిసార్లు ఇలాంటివి చేదు అనుభవాన్ని మిగిలిస్తూ ఉంటాయి. ఆహారంలో అనుకోని 'అతిథులు' కనిపిస్తూ మరోసారి వాటి జోలికి పోకుండా చేస్తాయి.

తాజాగా హైదరాబాద్‌లోని ఓ వినియోగదారుకు ఇలాంటి అనుభవమే ఎదురైంది. కోఠిలోని గ్రాండ్ హోటల్ నుంచి జొమాటో ద్వారా బిర్యానీ ఆర్డర్ చేస్తే.. దాంతోపాటు చచ్చిన బొద్దింకను కూడా కలిపి పంపారు. అవురావురుమంటూ తింటున్న ఆ యూజర్‌కు మధ్యలో ఏదో తేడాగా కనిపిస్తే తీరిగ్గా చూసి కంగారుపడ్డాడు. అది చచ్చిన బొద్దింక. వెంటనే తినడాన్ని ముగించి దానిని ఫొటోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేస్తూ తన అనుభవాన్ని కూడా రాసుకొచ్చాడు. "కోఠిలోని గ్రాండ్ హోటల్ నుంచి జొమాటో ద్వారా ఫిష్ బిర్యానీ ఆర్డర్ చేశాను. ఆ హోటల్ సిబ్బంది నాపై చాలా దయచూపారు. మరింత అదనపు ప్రొటీన్ కోసం చచ్చిన బొద్దింకను కూడా పంపారు. మీరు పురుగులు గట్రా తింటే తప్ప ఇక్కడి నుంచి ఆహారం తెప్పించుకోవద్దు" అని రాసుకొచ్చాడు. ఈ పోస్టుకు నెటిజన్లు విరగబడి కామెంట్లు చేస్తున్నారు. తానైతే నెలలో రెండుమూడుసార్లు ఈ హోటల్ నుంచే తెప్పించుకుంటానని, నిజంగా ఇది షాకింగ్ అని ఓ యూజర్ రాసుకొచ్చాడు. ఆ బొద్దింకను ఏం చేశావు? అది పుట్టిన ప్రదేశం నుంచి చాలా దూరం వచ్చేసింది.. అని మరొకరు కామెంట్ చేశారు. ఇదే ఘటన అమెరికాలో జరిగి ఉంటే వచ్చే నెలకి నువ్వు మిలియనీర్ అయిపోతావు అని మరొకరు, దీనిని చాలా తీవ్రంగా పరిగణించాలని, అధికారులకు ఫిర్యాదు చేయాలని ఇంకొకరు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ హోటళ్లలో నాణ్యత నానాటికీ తీసికట్టుగా మారుతోందని మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు.

## తల్లి మృతదేహంతో ఏడాదిగా ఇంట్లోనే అక్కాచెల్లెళ్లు



కొన్ని ఉదంతాలు బయటకు విన్నంతనే ఉలిక్కిపడటమే కాదు.. సదరు వ్యక్తుల మానసిక పరిస్థితి అయ్యో అనిపించేలా ఉంటుంది. తాజాగా అలాంటి ఉదంతమే ఒకటి బయటకు వచ్చింది. ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో ఇద్దరు అక్కాచెల్లెళ్ల వైనం షాకింగ్ గా మారింది. కారణం.. ఏడాది క్రితం చనిపోయిన తమ తల్లి మృతదేహాన్ని ఇంట్లోనే గుట్టుగా ఉంచేసిన వైనం ఇప్పుడు సంచలనంగా మారింది. వారణాసిలోని మదర్వా ప్రాంతానికి చెందిన ఉషా త్రిపాఠి అనే మహిళకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారిలో 27 ఏళ్ల పల్లవి పెద్దమ్మాయి కాగా.. 17 ఏళ్ల వైశ్విక్ చిన్న కుమార్తె. పల్లవి పీజీ చేయగా.. వైశ్విక్ పదో తరగతి వరకు చదువుకుంది. రెండేళ్ల క్రితం ఉష భర్త ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. వీరికి చిన్నషాపు ఉంది. దాన్ని నడుపుతూ జీవనం సాగిస్తుంటారు. గత ఏడాది ఇంటికి పెద్ద దిక్కుఅయిన ఉష అనారోగ్యంతో మరణించారు. ఆ విషయాన్ని అక్కాచెల్లెళ్లు ఎవరికి చెప్పలేదు. ఇంట్లోనే మృతదేహాన్నిపెట్టుకొని.. ఏదైనా అవసరాల కోసం ఇంటి నుంచి బయటకు వచ్చి వెళుతుండేవారు. ఇదిలా ఉండగా.. ఉష సోదరుడు ధర్మేంద్ర కుమార్ తన చెల్లెఎంతసల్ని చూసేందుకు మీర్జాపూర్ నుంచి వారణాసికి వచ్చారు. ఎంతసేపు ప్రయత్నించినా ఇంటి తలుపు తీయకపోవటంతో అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించారు దీంతో.. వారు ఇంటికి వచ్చి తలుపులు పగలగొట్టి చూడగా.. ఒక గదిలో మహిళ అస్తిపంజరం.. మరో గదిలో అక్కాచెల్లెళ్లు ఉండటం చూసి షాక్ తిన్నారు. వారి మానసిక పరిస్థితి ఏమాత్రం బాగోలేదన్న విషయాన్ని గుర్తించారు. దీంతో వారిని వైద్య పరీక్షల కోసం వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ ఉదంతం స్థానికంగా సంచలనంగా మారింది.

# అలాంటి హామీలు నేను ఇవ్వను.. : లోకేశ్

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముమ్మడివరం అసెంబ్లీ నియోజకవర్గంలో వరుసగా మూడోరోజు (గురువారం) కొనసాగింది. ముమ్మిడివరం నియోజకవర్గం సుంకరపాలెం క్యాంప్ సైట్ నుంచి 213వ రోజు యువగళం పాదయాత్ర టీడీపీ-జనసేన కార్యకర్తల కోలాహలం నడుమ ఉత్సాహంగా సాగింది.కోరంగిలో కల్లుగీత కార్మికులతో లోకేశ్ ముఖాముఖి సమావేశమై వారి సాధకబాధకాలు విన్నారు. సుంకరపాలెం నుంచి ప్రారంభమైన పాదయాత్ర... లచ్చిపాలెం, బాపనపల్లి, పి.మల్లవరం, తాళ్లరేవు, సీతారాంపురం, కోరంగి, పటవల, మట్లపాలెం, జి.వేమవరం మీదుగా చొల్లంగిపేట విడిది కేంద్రానికి చేరుకుంది.

◆ 50 ఏళ్లు దాటిన గీత కార్మికులకు పెన్షన్ ఇస్తాం

వైసీపీ బస్సు యాత్ర తుస్సుమంది... బీసీలకు ఎవరి హయాంలో న్యాయం జరిగిందో చర్చకు నేను సిద్ధం... బస్సు యాత్ర చేసే బ్యాచ్ సిద్ధమా? అని నారా లోకేశ్ సవాల్ విసిరారు. ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్లరేవు మండలం కోరంగిలో శెట్టిబలిజ సామాజిక వర్గీయులతో లోకేశ్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆదరణ పథకం అమలు చేస్తాం అని భరోసా ఇచ్చారు. 90 శాతం సబ్సిడీతో పనిముట్లు అందిస్తామని హామీ ఇచ్చారు. "ఆదరణ పథకం-2లో మీరు కట్టిన డబ్బుని వడ్డీ సహా ఇస్తాం. 50 ఏళ్లు దాటిన కల్లు గీత కార్మికులకు పెన్షన్ ఇస్తాం. కల్లు గీత కార్మికులకు చంద్రన్న బీమా అమలు చేస్తాం. నీరా కేఫ్ ల ఏర్పాటుకు సహకారంతో పాటు, చెట్ల పెంపకం కోసం ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తాం. విదేశీ విద్య ప్రారంభించి బీసీ విద్యార్థుల పైచదువులకి సాయం అందిస్తాం" అని స్పష్టం చేశారు.

◆ అడ్డగోలు హామీలు ఇవ్వను

జగన్ అప్పు చేసి బటన్ నొక్కుతున్నాడు. 12 లక్షల కోట్లు అప్పు చేసాడు. ఇప్పుడు బటన్ నొక్కినా డబ్బులు పడని పరిస్థితి వచ్చింది. జగన్ దిగిపోయే సమయానికి ప్రతి ఏడాది వడ్డీనే లక్ష కోట్లు అవుతుంది. అమ్మ ఒడి, ఇతర సంక్షేమ కార్యక్రమాలకు అయ్యే ఖర్చు బీసీల సంక్షేమం ఖాతాలో రాస్తున్నాడు. మద్యపాన నిషేధం హామీ ఇచ్చి మాట తప్పింది జగన్. జగన్ లాగా పరదాలు కట్టుకొని తిరగాలి అని నాకు లేదు. అమలు చెయ్యలేని అడ్డగోలు హామీలు నేను ఇవ్వను.

◆ ఉపాధి హామీతో అనుసంధానిస్తాం

బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం ఇచ్చింది అన్న ఎన్టీఆర్. టీడీపీ శెట్టి బలిజల కోసం ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటుచేసి, వారి సంక్షేమం కోసం రూ.105 కోట్లు ఖర్చు చేసింది. కల్లుగీత కార్మికులకు ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందజేశాం. మోపెడ్ లు, చెట్లు ఎక్కే యంత్రాలు కూడా అందించాం.

శెట్టి బలిజలకు ఆత్మగౌరవం ఎక్కువ. కష్టాన్ని నమ్ముకున్న వాళ్లు శెట్టి బలిజలు. ఎవరి నుండి సహాయం కోసం ఎదురు చూడకుండా సొంత కాళ్లపై నిలబడే వారు. ఉన్న దానిలో సాయం చేస్తారు. కొబ్బరి రైతులు, దింపు కార్మికులతో త్వరలోనే సమావేశం ఏర్పాటుచేసి సమస్యల పరిష్కారం కోసం భరోసా ఇస్తాను. ఉపాధి హామీ పథకం అనుసంధానం చేసి తాటి చెట్ల పెంపకం కోసం సహకారం అందిస్తాం.

◆ మద్యం షాపుల్లో 20 శాతం కేటాయిస్తాం!



టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చాక శెట్టిబలిజ సోదరులను రాజకీయంగా మరింతగా ప్రోత్సహిస్తాం. సంపద సృష్టించి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం. దామాషా ప్రకారం నిధులు కేటాయించి స్వయం ఉపాధి కోసం రుణాలు అందిస్తాం. మద్యం షాపుల్లో 20 శాతం కల్లుగీత కార్మికులకు కేటాయిస్తాం. జగన్ పాలనలో చెట్లపై నుండి పడిపోయి చనిపోయిన కల్లు గీత కార్మికుల కుటుంబాలకు టీడీపీ-జనసేన ప్రభుత్వ వచ్చిన వెంటనే సాయం అందిస్తాం. ఎయిడెడ్ కళాశాలను జగన్ నాశనం చేశాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ కళాశాలను బలోపేతం చేస్తాం. టీడీపీ-జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రభుత్వ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. ఫీజు రీయింబర్స్ మెంట్ నేరుగా కాలేజీలకు చెల్లిస్తాం.

◆ జె-బ్రాండ్లతో గీతకార్మికుల పొట్టగొట్టిన జగన్

జగన్ జే బ్రాండ్స్ అమ్ముకోవడానికి కల్లు గీత కార్మికుల పొట్ట కొట్టాడు. గీత కార్మికులపై ఎక్సైజ్ అధికారుల దాడులు పెరిగాయి. కల్లు గీత కార్మికులు చెట్ల మీద నుండి పడి చనిపోతే కనీసం వైసీపీ ప్రభుత్వం బీమా కూడా అందించడం లేదు. కల్లుగీత పాలసీ ప్రకటించింది టీడీపీ.కల్లు గీతని ప్రోత్సహించింది టీడీపీ. టీడీపీ హయాంలో మీకు ఎటువంటి వేధింపులు లేకుండా చేశాం. తాటిచెట్ల పెంపకం దగ్గర నుండి కల్లు అమ్మకం వరకూ ఎటువంటి ఇబ్బందీ లేకుండా ప్రోత్సహించింది టీడీపీ.

◆ ఉద్యోగాలివ్వడం అంటే... చేపల కొట్లు పెట్టించినంత ఈజీకాదు జగన్!

తాళ్లరేవులో ఓ ఫిష్ మార్టును సందర్శించిన సందర్భంగా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇది తాళ్లరేవులో ఫిష్ ఆంధ్ర పేరుతో ఏర్పాటుచేసిన సర్కారు వారి చేపలు దుకాణం అని వ్యంగ్యం ప్రదర్శించారు. "నిరుద్యోగ యువత ఉపాధి కోసం చంద్రబాబునాయుడు హెచ్ సీఎల్ లాంటి ఐటీ కంపెనీలు, కియాలాంటి భారీ పరిశ్రమలను రాష్ట్రానికి రప్పిస్తే, చేతగాని ముఖ్యమంత్రి జగన్ డిగ్రీలు, పోస్టు గ్రాడ్యుయేషన్ చదివిన యువకులతో చేపల దుకాణాలు, మటన్ మార్టులు పెట్టించాడు. నాలుగున్నరేళ్లలో ఒక్క పరిశ్రమ రాకపోగా, జె-ట్యాక్స్ బెడద భరించలేక అమర్ రాజా, జాకీ, లులూ, ఫ్యాక్స్ కాన్ లాంటి పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు పరారయ్యాయి. అభివృద్ధి చేయడమంటే అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డంగా దోచుకునేంత ఈజీకాదు జగన్మోహన్ రెడ్డీ" అని స్పష్టం చేశారు.

## ఇది చాలా సున్నితమైన అంశం... గొడవలు అనవసరం: సాగర్ వివాదంపై మంత్రి అంబటి వ్యాఖ్యలు



◆నిన్న నాగార్జున సాగర్ వద్ద ఉద్రిక్తతలు
◆గేట్ల స్వాధీనం అంశంపై తెలుగు రాష్ట్రాల మధ్య భేదాభిప్రాయాలు
◆సాగర్ పై ఏపీ పోలీసుల దండయాత్ర అంటూ దుష్ప్రచారం చేస్తున్నారన్న అంబటి
◆తమ భూభాగంలోకే ఏపీ పోలీసులు వెళ్లారని స్పష్టీకరణ

అమరావతి : నిన్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగుతుండగా అనూహ్యరీతిలో నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద ఏపీ, తెలంగాణ మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. దీనిపై ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సాగర్ పై ఏపీ పోలీసులు దండయాత్ర అని దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. చంద్రబాబు అసమర్థత వల్లే తెలంగాణ పోలీసులు ఏపీ భూభాగంలోకి వచ్చారని వ్యాఖ్యానించారు. అదే సమయంలో తమ భూభాగంలోకి ఏపీ పోలీసులు వెళ్లారని, అది దండయాత్ర ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఏపీ హక్కులను తెలంగాణకు తాకట్టు పెట్టిన వ్యక్తి చంద్రబాబు అని అంబటి విమర్శించారు. తెలంగాణలో ఒక పార్టీని గెలిపించాల్సిన అవసరం కానీ, మరో పార్టీని ఓడించాల్సిన అవసరం కానీ తమకు లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాజకీయాలపై తమకేమీ ఆసక్తి లేదని, అక్కడ ఎవరు గెలిచి అధికారంలోకి వచ్చినా తమకు సంబంధం లేదని పేర్కొన్నారు. కొందరు రెచ్చగొట్టి గందరగోళాన్ని సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇది చాలా సున్నితమైన అంశం అని, గొడవలు అనవసరం అని హితవు పలికారు. సాగర్ కు సంబంధించి తమ వాటాకు మించి ఒక్క నీటి చుక్క కూడా వాడుకోలేదని అన్నారు. ఈ విషయంలో గతంలో చంద్రబాబు సర్కారు విఫలమైతే, ఇప్పుడు జగన్ సర్కారు సక్సెస్ అయిందని మంత్రి అంబటి గర్వంగా చెప్పారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు. అసలు వివాదం చంద్రబాబు హయాం నుంచే ఉందని, సాగర్ కుడి కాలువను కూడా తెలంగాణ ప్రభుత్వమే నిర్వహిస్తుండడం చట్టవిరుద్ధమని తెలిపారు. మా నీళ్లు మా రైతులకు విడుదల చేయాలంటే మేం తెలంగాణ అనుమతి తీసుకోవాలా? అని అంబటి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వాటాను తాను వాడుకునే స్వేచ్ఛ ఏపీకి కావాలని, పురందేశ్వరి ఎందుకు దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నాగార్జునసాగర్ డ్యామ్ అంశంలో ఏపీ ప్రభుత్వ చర్యలను ఎవరూ తప్పు పట్టలేరని, ఈ వ్యవహారంలో ఎల్లో మీడియా తప్పుడు రాతలు రాస్తోందని విమర్శించారు. ఈ అంశాన్ని రాజకీయాలకు ముడివేసి, తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించడం తగదని అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 13వ నెంబరు గేటు వరకు భౌగోళికంగా ఏపీకి చెందుతుందని, అంతవరకే తాము స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. కృష్ణా బోర్డు నిర్ణయాల ప్రకారం తెలంగాణ వ్యవహరించడంలేదని, అందుకే ఏపీ హక్కులను కాపాడుకోవడానికే ఇలా చేయాల్సి వచ్చిందని తెలిపారు.

"రాష్ట్ర విభజన చట్టం ప్రకారం నాగార్జునసాగర్ డ్యామ్ లోని 26 గేట్లలో 13 గేట్లు ఏపీకి, మరో 13 గేట్లు తెలంగాణకు చెందుతాయి. కానీ సాగర్ ప్రాజెక్టు మొత్తాన్ని తెలంగాణ స్వాధీనం చేసుకుని నిర్వహిస్తుండడంతో ఏపీ ప్రయోజనాలకు విఘాతం కలుగుతోంది. ఇప్పుడు సాగర్ డ్యామ్ లో ఏపీకి చెందిన భూభాగాన్ని మాత్రమే స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇందులో ఎలాంటి వివాదానికి తావులేదు" అని మంత్రి అంబటి వివరించారు.

## తెలంగాణలో జనసేన.. ఏపీలో ఉత్కంఠ..కారణం?




తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 8 స్థానాల్లో జనసేన పోటీలో ఉన్న విషయం తెలిసిందే. బీజేపీతో పొత్తు పెట్టుకున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పొత్తులో భాగంగా కూకట్‌పల్లి వంటి కీలక నియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెట్టారు. వారి తరఫున చివరి నాలుగు రోజులు ప్రచారం కూడా చేశారు. వీరిలో రెడ్లు, కమ్మలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఒక కాపు నాయకుడికి కూడా టికెట్ ఇచ్చారు. గెలుపు గుర్రం ఎక్కడం ఖాయమని కూడా చెప్పుకొచ్చారు. అయితే.. తెలంగాణలో పోటీలో ఉన్న జనసేన వ్యవహారం ఏపీలో చర్చకు దారితీసింది. ముఖ్యంగా ఉభయ గోదవరి జిల్లాల్లో జనసేనకు పట్టుండడంతో అక్కడ రాజకీయాలు..ఇక్కడ కూడా చర్చనీయాంశం అవుతున్నాయి. ఏపీలో గత ఎన్నికల్లో 148 నియోజకవర్గాల్లో జనసేన పోటీ చేసింది. అయితే.. కేవలం రాజోలు టికెట్ మాత్రమే విజయం దక్కించుకుంది. పవన్ పోటీ చేసిన రెండు స్థనాల్లోనూ ఓడిపోయారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఆయన ఏమేరకు తన అభ్యర్థులను గెలిపించుకుంటారనేది ఆసక్తిగా మారింది. ఇదే విషయంపై ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని కొందరు జనసేన నాయకులు మరింత ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. పవన్‌పై వైసీపీ విఫల నాయకుడిగా ముద్ర వేసిన నేపథ్యంలో తెలంగాణలో కనుక ఆయన తన అభ్యర్థులను గెలిపించుకుంటే అ అపవాదు పోతుందని..ఇక్కడ పార్టీ పుంజుకునేందుకు అవకాశం ఉంటుందని వారు అంచనా వేస్తున్నారు. అదేసమయంలో వచ్చే ఎన్నికలకు బూస్ట్‌గా మారుతుందని అంచనా వేస్తున్నారు. ఇదే విషయంపై ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని కొందరు జనసేన నాయకులు మరింత ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. పవన్‌పై వైసీపీ విఫల నాయకుడిగా ముద్ర వేసిన నేపథ్యంలో తెలంగాణలో కనుక ఆయన తన అభ్యర్థులను గెలిపించుకుంటే అ అపవాదు పోతుందని..ఇక్కడ పార్టీ పుంజుకునేందుకు అవకాశం ఉంటుందని వారు అంచనా వేస్తున్నారు. అదేసమయంలో వచ్చే ఎన్నికలకు బూస్ట్‌గా మారుతుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు.. జనసేన తెలంగాణ దక్కించుకునే స్థానాలపై వైసీపీ నాయకులు కూడా ఆసక్తిగా చూస్తున్నారు. తెలంగాణలో కనుక జనసేన గెలిస్తే.. అక్కడి ఫలితం ఇక్కడ కూడా రిఫ్లెక్ట్ అవుతుందని నాయకులు అంచనా వేస్తున్నారు. దీంతో తెలంగాణలో జనసేన పోటీ చేస్తున్న స్థానాల్లో ఏం జరుగుతోంది. పోలింగ్ సరళి ఎలా ఉంది? అనే విషయాలను వారు ఆసక్తిగా పరిశీలిస్తున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## తిరుమలలో శ్రీ వరాహస్వామి దర్శనం చేసుకున్న చంద్రబాబు, నారా భువనేశ్వరి




◆ తిరుమల విచ్చేసిన చంద్రబాబు
◆ రేపు ఉదయం శ్రీవారి దర్శనం
◆ అనంతరం విజయవాడ పయనం

తిరుమల : టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తిరుమల విచ్చేశారు. తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి చంద్రబాబు తిరుమలలోని శ్రీ వరాహస్వామి వారి దర్శనం చేసుకున్నారు. సంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి విచ్చేసిన చంద్రబాబు స్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం భక్తులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. చంద్రబాబు రాకతో ఆలయం వద్ద కోలాహలం నెలకొంది. చంద్రబాబు రేపు (శుక్రవారం) ఉదయం శ్రీవారి దర్శనం చేసుకోనున్నారు. అనంతరం రేణిగుంట చేరుకుని ప్రత్యేక విమానంలో విజయవాడ చేరుకుంటారు. చంద్రబాబు విజయవాడ కనకదుర్గ ఆలయం, శ్రీశైలం, సింహాచలం క్షేత్రాలను కూడా సందర్శిస్తారని తెలుస్తోంది.





## జగన్ ఏపీ జనం రక్తం పీల్చుతుంటే, ఆయన అనుచరులు అమెరికాలో ఏపీ యువతపై శాడిజం చూపిస్తున్నారు: నారా లోకేశ్



అమరావతి : అగ్రరాజ్యం అమెరికాలోని మిస్సోరి రాష్ట్రంలోని సెయింట్ లూయిస్ పరిధిలో ఒక విద్యార్థిపై ఏపీకి చెందిన సత్తారు వెంకటేశ్ రెడ్డి, నిఖిల్, శ్రవణ్ అనే ముగ్గురు వ్యక్తులు దారుణమైన హింసకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆ ముగ్గురుని అమెరికా పోలీసులు అరెస్ట్ చేశారు. వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. బాధిత విద్యార్థి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై టీడీపీ యువనేత నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. సైకో జగన్ ఆంధ్రప్రదేశ్ జనాల రక్తం పీల్చుతుంటే... ఆయన అనుచర పిల్ల సైకోలు ఏపీ యువతపై శాడిజం చూపిస్తున్నారని అన్నారు. ఏపీకి చెందిన 20 ఏళ్ల కుర్రాడికి బంగారు భవిష్యత్తును చూపించి, అమెరికాకు రప్పించి... అక్కడ కూడా తమ అధినేత జగన్ మాదిరే వైసీపీ నేత సత్తారు వెంకటేశ్ రెడ్డి సైకోయిజం చూపించాడని మండిపడ్డారు. ఆ కుర్రాడిని తన ఇంట్లో బంధించి, కొట్టి, చిత్రహింసలపాలు చేశాడని అన్నారు. ఏపీలో అయితే బాధిత యువకుడిపైనే రివర్స్ కేసు పెట్టి, సీఐడీతో దర్యాప్తు చేయించేవారని దుయ్యబట్టారు. అమెరికా ప్రభుత్వం ముందు వైసీపీ సైకోల ఆటలు సాగలేదని... పిల్ల సైకోలు చట్టానికి చిక్కారని అన్నారు.

## ఏ పార్టీకి ఓటేశావక్కా.. షర్మిలపై ట్రోల్స్! ఒక పార్టీకి

ఏ పార్టీకి ఓటేశావక్కా.. షర్మిలపై ట్రోల్స్! ఒక పార్టీకి అధ్యక్షురాలు. ఒక అగ్రనాయకుడికి తనయ. పైగా.. సొంతగా పాదాలతో నడిచే యాత్ర పాదయాత్ర కూడా చేశారు. కానీ, ఎన్నికల వేళ చేతులు ఎత్తేశారు. కేసీఆర్‌ను బూచిగా చూపించి.. ఎన్నికల పోటీకి దూరంగా పారిపోయారు. ఆమే ఎవరో కాదు.. వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల. అయితే.. ఇప్పుడు ఆమె పరిస్థితి ఎలా ఉందంటే.. మింగలేక.. కక్కలేక.. అన్నట్టుగా మారిపోయింది. తాజాగా తెలంగాణ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో షర్మిల.. హైదరాబాద్‌లోని ఓ పోలింగ్ కేంద్రంలో ఓటేశారు. దీనికి సంబంధించిన ఫొటోను ఆమె సోషల్ మీడియాలోనూ పోస్టు చేశారు. అయితే.. దీనిపై సోషల్ మీడియా జనాలు.. తీవ్ర స్థాయిలో ట్రోల్స్ చేస్తున్నారు. ఏ పార్టీకి ఓటేశావక్కా? అని కొందరు ప్రశ్నిస్తే.. ఒక పార్టీకి అధ్యక్షురాలివై ఉండి.. వేరే పార్టీకి ఓటెలా వేశారండీ? అని మరికొందరు సున్నితంగానే ప్రశ్నించారు. ఇంకొందరు.. వైఎస్ బతికి ఉంటే.. ఈ ఘోరం చూసేవాడు కాదని అన్నారు. మరికొందరు.. గతంలో యూపీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న బీఎస్పీ మాయావతి ఇంటికే పరిమితం అయ్యారని..కానీ, ఓటు మాత్రం వేయలేదని.. వ్యాఖ్యానించారు. ఒక పార్టీ అధ్యక్షురాలు.. మరోపార్టీకి ఓటేయడం.. ప్రజాస్వామ్యంలో కొత్త పోకడ అని ఇంకొందరు



అన్నారు. మొత్తానికి షర్మిల ఓటు వేయడం వరకు బాగానే ఉన్నా.. ఆమె రాజకీయంపై మాత్రం విమర్శలు వచ్చాయి. ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేస్తానని.. పాలేరు నుంచి గెలిచి తీరుతానని అనేక సందర్భాల్లో చెప్పిన షర్మిల.. తర్వాత..యుద్ధం మొదలయ్యేసరికి.. డక్ ఔట్ ప్రకటించారు. కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నానన్నారు. కానీ, ఎక్కడా ఒక్క ప్రసంగం చేయలేదు. ఒక సభలో కూడా పాల్గొనలేదు. ఇక, ఇప్పుడు వచ్చి ఓటు వేశారు. ఈ పరిణామమే నెటిజన్ల నుంచి ట్రోల్స్ వచ్చేలా చేసిందని అంటున్నారు పరిశీలకులు.



## పింక్ బ్యూటీలో ఊర్వశి
# పీంవర్ చేస్తుందే

అన్ స్క్రీన్ పైనే కాదు అఫ్ ది స్క్రీన్ లోనూ ఊర్వశి రౌతేలా రచ్చ ఎలా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. అమ్మడి ఎలివేషన్లకి ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. ప్లేస్ ఎలాంటిదైనా అక్కడ ఊర్వశి మార్క్ పడాల్సిందే. అందుకు ప్రత్యేకమైన ప్రణాళికను అనుసరిస్తుంది. నలుగురి కి భిన్నంగా ట్రై చేసి సంథింగ్ స్పెషల్ గా నిలుస్తుంది. ఎలాంటి దుస్తుల్లోనైనా అందాల వడ్డన తప్పనిసరిగా భావిస్తుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఊర్వశి రౌతేలా మరో కొత్త ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా అందాల అరబోతతో అకట్టుకుంటుంది. పింక్ వర్ణం దుస్తుల్లో మెరిసిపోతుంది. గులాబీ రంగు అమ్మడిని ప్రత్యేకంగా హైలైట్ చేస్తుంది. కళ్లకి గ్లాసెస్ ధరించి..బీచ్ హెటల్స్ లో ఇలా కెమారికి ఫోజులి చ్చింది. చేతిలో చిలకాకు పచ్చ హ్యాండ్ బ్యాగ్ ముందు భాగంలో వేలాడదీసి దాచాల్సిన వాటిని దాచేసింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతుంది. ఈ ఫోటో పై అభిమానుల కామెంట్లు అంతే అసక్తికరం. ఎవరికి వారు తమదైన శైలిలో ఊర్వశి అందాన్ని పొగిడేస్తున్నారు. ఇక ప్రచార పరంగా ఊర్వశి అనుసరించే సోషల్ మీడియా స్ట్రాటజీ గురించి తెలిసిందే. వ్యక్తిగతంగా ప్రమోట్ అవ్వడానికి ఏదో విషయంలో తలదూ ర్చుతుంది. అలా కుదరకపోతే తానే ఓ వివాదాన్ని క్రియేట్ చేస్తుంది. తర్వాత నెట్టింట హాట్ టాపిక్ గా మారుతుంది. ఈ విషయంలో అమ్మడు పీహెచ్ డీనే చేసేసింది. అలాగే కెరీర్ పరంగా దూకుడు చూపిస్తోంది. %--%వాల్తేరు వీరయ్య%--% తర్వాత వరుసగా రెండు..మూడు సినిమాల్లో ఐటం పాటల్లో ఛాన్స్ అందుకుంది. కానీ వాటి ఫలితాలు మాత్రం అశించిన విధంగా రాలేదు. అయినా అవేవి సొగసరి కెరీర్ డ్రా బ్యాక్ లా కనిపించలేదు. కొత్త అవకాశాలు బాగానే చేజిక్కించు కుంటుంది.

# రష్మిక ఆ భామనే ఫాలో అవుతోందా

నేషనల్ క్రష్ బ్యూటీ రష్మిక మందన్నా.. లేడీ సూపర్ స్టార్ స్ట్రాటజీని ఫాలో అవుతుందా? ప్లానింగ్ అంతా అమె దగ్గర నుంచే కాపీ కొడుతుందా? అంటే అవుననే తెలుస్తోంది. లేడీ సూపర్ స్టార్ నయనతార కెరీర్ బ్యాలెన్స్ ముందుకు తీసుకెళ్తోన్న సంగతి తెలిసిందే. తమిళ్ మినహా ఏ భాషలోనూ సినిమాలు చేయకుం డా కేవలం అక్కడే రెండు రకాల సినిమాలు చేస్తోంది. ఓవైపు హీరోలతో కమర్షియల్ చిత్రాలు చేస్తూనే మరోవైపు లేడీ ఓరియేంటెడ్ చిత్రాల్లోనూ నటిస్తోంది.

నాలుగేళ్లగా అమ్మడు ఇదే స్ట్రాటజీని అనుసరిస్తుంది. ఈ మధ్యనే తో బాలీవుడ్ లోనూ అడుగు పెట్టింది. అక్కడ కొత్త అవకాశాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్ట్రాటజీ మారుస్తుందా? కొత్త ప్లానింగ్ ఏదైనా చేస్తుందా? అన్నది చూడాలి. అయితే ఈ విషయంలో నయనతార స్ట్రాటజీని తెలివిగా ఫాలో అవుతుంది రష్మిక మందన్న. అమ్మడు బాలీవుడ్ కి వెళ్లినంత మాత్రాన టాలీవుడ్ ని అశ్రద్ధ చేయలేదు. రెండు భాషల్ని బ్యాలెన్స్ చేస్తూ సినిమాలు చేస్తోంది. ఇంకా చెప్పాలంటే? నయన్ కంటే ఇంకాస్త యాక్టివ్ గా పనిచేస్తుంది అనొచ్చు. కమర్షియల్ సినిమాలతో పాటు...లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు ఈ మధ్యనే బాగానే పట్టాలెక్కిస్తుంది. అలాగే కీలకమైన పాత్రల్లో నటించే ఛాన్స్ వస్తే ఆ రకంగానూ మిస్ చేసుకోవడం లేదు. చిన్న పాత్ర అయినా బలంగా ఉంది అంటే నో అనకుండా చేస్తుంది. %--%సీతారామం%--%లో హీరోయిన్ కాకపోయినా అఫ్రీన్ రోల్ తో ఎంతగా కనెక్ట్ అయిందో తెలిసిందే. ఒకేసారి ఇన్ని రకాల పాత్రలు పోషించడం అంటే చిన్న విషయం కాదు. ఎంతో కమిట్ మెంట్..డెడికేషన్ ఉండాలి. ఇవన్నీ రష్మికలో దండీగా ఉన్నాయి. ఫీమేల్ సెంట్రిక్ చిత్రాలు ఇప్పుడిప్పుడే మొదలు పెడుతుంది. వాటి ఫలితాలు ఎలా ఉంటాయి? అన్నది చూడాలి. చురుకైన నటి. యువతని



అకర్షించే లక్షణాలు ఎన్నో ఉన్నాయి. అ క్రేజ్ ని తెలివిగా ఎన్ క్యాష్ చేసుకునే స్ట్రాటజీ రష్మిక దగ్గర ఉంది.

# ఎక్స్ ట్రా రిజల్ట్.. హీరో హీరోయిన్ కంటే అతనికే ఎక్కువ..



డిసెంబర్ లో రాబోతున్న క్రేజీ ప్రాజెక్టులలో ఎక్స్ ట్రా అర్డినరి మ్యాన్ సినిమా కూడా ఉంది. ఈ సినిమాకు సంబంధించిన టీజర్ ట్రైలర్స్ అయితే పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేశాయి. నితిన్ గతంలో ఎప్పుడు లేనంత స్టైలిష్ గా ఈ సినిమాలో కనిపిస్తున్నాడు. అంతేకాకుండా సినిమాలో మంచి ఫన్ అలాగే యాక్షన్ కూడా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఇందులో నితిన్ ఒక జూనియర్ అర్టిస్ట్ గా కనిపించబోతున్నాడు. ఇక సినిమాలో సీనియర్ హీరో యాంగ్రీ హీరో రాజశేఖర్ కూడా ఒక స్పెషల్ పాత్రలో సర్ ప్రైజ్ ఇవ్వబోతున్నట్లు ట్రైలర్ లోనే క్లారిటీ ఇచ్చారు. ఇక ఈ సినిమా డిసెంబర్ 8వ తేదీన గ్రాండ్ గా విడుదల కాబోతోంది. ఈ సినిమాతో ఎలాగైనా నితిన్ సక్సెస్ అందుకుని మళ్ళీ ట్రాక్ లోకి రావాలని అనుకుంటున్నాడు. అలాగే హీరోయిన్ శ్రీలీల కూడా ఈ సినిమాపై మంచి హోప్స్ పెట్టుకుంది. అయితే వీరిద్దరి సంగతి పక్కన పెడితే మాత్రం దర్శకుడికి మాత్రం ఈ సినిమా చాలా ఇంపార్టెంట్ అని చెప్పాలి. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒకప్పుడు మంచి రచయితగా అతను గుర్తింపును అందుకున్నాడు. ఎక్కువగా సురేందర్ రెడ్డి సినిమాలకు స్టోరీలు అందించిన విషయం తెలిసిందే. రేసుగుర్రం కిక్ సినిమాలు ఏ స్థాయిలో సక్సెస్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు అలాగే అలాగే టెంపర్ లాంటి కథను కూడా అందించాడు వక్కంతం వంశీ ఇప్పటివరకు దర్శకుడిగా ఒకే ఒక్క సినిమా తీశాడు. అల్లు అర్జున్ తో చేసిన నా పేరు సూర్య అనే సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణంగా డిజాస్టర్ అయిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఎలాగైనా ఈ ఎక్స్ ట్రా అర్డినరీ మ్యాన్ తో సక్సెస్ అందుకునే బౌన్స్ బ్యాక్ అవ్వాలని అనుకుంటున్నాడు. నా పేరు సూర్య సినిమా డిజాస్టర్ అయిన తర్వాత కూడా చాలామంది హీరోల దగ్గరికి వెళ్లే డైరెక్షన్స్ ఛాన్స్ కోసం వంశీ గట్టిగానే ప్రయత్నాలు చేశాడు. కానీ ఎవరు కూడా అతన్ని నమ్మలేదు. ఇక నితిన్ అతనికి మంచి ఛాన్స్ ఇచ్చాడు. దీంతో ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ సినిమాతో మిస్ ఫైర్ అవ్వకూడదు అని అనుకుంటున్నాడు. ఈ సినిమా సక్సెస్ అయితే మరొ రేంజ్ హీరోలు అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంటుంది. మరి వంశీ ఈ కమర్షియల్ ఎంటర్టైనర్ తో ఎలాంటి సక్సెస్ అందుకుంటాడో చూడాలి.

# చీరలో ఈషా.. కనువిందుగా అందాల మాయ..

## బ్యూటిఫుల్ తెలుగు హీరోయిన్లలో ఈషా రెబ్బ కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు

బ్యూటిఫుల్ తెలుగు హీరోయిన్లలో ఈషా రెబ్బ కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ మొదట్లో కొన్ని డిఫరెంట్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద కూడా మంచి సక్సెస్ అందుకుంది. నటిగా అయితే అమె ఎక్కువ స్థాయిలో విభిన్నమైన పాత్రలను సెలెక్ట్ చేసుకుంటోంది. అ రూట్లోనే ఎక్కువగా ప్రశంసలు కూడా అందుకుంది. ఇక పాత్రల పరంగానే కాకుండా గ్లామర్ తోను కొత్తగా కనిపిస్తున్న ఈ బ్యూటీ కి మరొక రేంజ్ లో అయితే అవకాశాలు రావడం లేదు. ఇక సినిమా అవకాశాలు వస్తున్నా రాకపోయినా కూడా ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో తన గ్లామర్ తో అకట్టుకునే ప్రయత్నం అయితే చేస్తుంది. రీసెంట్ గా అమ్మడు ట్రెడిషనల్ టచ్ లోనే గ్లామర్ డోస్ పెంచుతూ సోషల్ మీడియాలో హైలెట్ అయ్యింది. గతంలో ఇంతకంటే ఘాటైన లుక్స్ తో కూడా కనిపించిన ఈ బ్యూటీ ఈ చీరలో మాత్రం చాలా అందంగా ఉంది అంటూ పాజిటివ్ కామెంట్స్ అయితే అందుకుంటుంది. ఒకవైపు తన చూపులతో మరొకవైపు ఎద అందాలతో కనువిందు చేసే విధంగా ఉంది అంటూ అమె ఫాలోవర్స్ అందాన్ని పొగిడేస్తున్నారు. ఈమెకు స్టార్ హీరోయిన్ అయ్యే లక్షణాలు ఎక్కువగా ఉన్నాయి అని కరెక్ట్ గా ఒక మంచి హీరోతో సక్సెస్ పడితే మరొక రేంజ్ కు కు వెళుతుంది అనే విధంగా కూడా అభిప్రాయాలు వస్తున్నాయి. ఈషా రెబ్బ కేవలం హెూమ్లీ పాత్రలు మాత్రమే కాకుండా గ్లామర్ రోల్స్ కీడా చేయాలని అనుకుంటుంది. అందికు సోషల్ మీడియాలో ఈ తరహాలో గ్లామర్ ను హైలెట్ చేస్తోంది. కాకపోతే కేవలం సినిమాల్లో గ్లామర్ మాత్రమే కాకుండా కంటెంట్ కూడా ఉండాలి అనే తరహాలో అమె అవకాశాల కోసం ఎదురుచూస్తోంది. మరి ఈషా రెబ్బ కోరుకుంటున్నట్లుగా అలాంటి అవకాశాలు వస్తాయో లేదో చూడాలి. ఇక ఈ బ్యూటీ ఈ ఏడాది అయితే సుధీర్ బాబుతో మామ మశ్చీంద్ర అనే సినిమాలో నటించింది కానీ అ సినిమా పెద్దగా సక్సెస్ కాలేక పోయింది. ఇక ప్రస్తుతం అయితే తమిళంలో ఒక సినిమా చేస్తున్నట్లుగా తెలుస్తోంది. మరి అ సినిమాతో కొత్త తరహాలో అకట్టుకొని ఏమైనా అవకాశాలు పెంచుకుంటుందో లేదో చూడాలి.





# మహేష్ క్రేజ్ కు షాక్ అయిన బాలీవుడ్ స్టార్



సూపర్ స్టార్ మహేష్ బాబుకు కేవలం టాలీవుడ్ ఇండస్ట్రీలోనే కాకుండా వివిధ ఇండస్ట్రీలలో కూడా మంచి క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే. ముఖ్యంగా బాలీవుడ్ ఇండస్ట్రీలోని స్టార్ యాక్టర్స్ కూడా మహేష్ బాబుకు అభిమానులుగా ఉన్నారు. ఇక ఆయనను ఎంతగానో అభిమానించే వారిలో అనిల్ కపూర్ కూడా ఉన్నట్లు ఇటీవల అనిమల్ ఈవెంట్ తో క్లారిటీ వచ్చేసింది. మహేష్ బాబు అంటే ఎంత ఇష్టమో ఆయన మాటల ద్వారానే అర్థమవుతుంది. యానిమాల్ సినిమా ఈవెంట్ కు చాలా మంది మహేష్ బాబు ఫ్యాన్స్ వచ్చిన విషయం తెలిసిందే. ఇక ఈ వేడుకకు వచ్చిన రెస్పాన్స్ ను చూసి రణబీర్ కపూర్ తో పాటు అనిల్ కపూర్ అలాగే రాజమౌళి కూడా షాక్ అయ్యాడు. వేడుకలో అ రెస్పాన్స్ చూసి సోషల్ మీడియాలో కూడా రియాక్ట్ అయ్యారు. ఇక అనిల్ కపూర్ మరోసారి మహేష్ బాబు స్టార్ ఇమేజ్ గురించి చాలా గొప్పగా మాట్లాడిన విధానం బాలీవుడ్ ఇండస్ట్రీలో కూడా హాట్ టాపిక్ గా మారిపోయింది. ముందుగా హైదరాబాద్ వాసులు మాపై కురిపించిన ప్రేమ, అప్యాయత, దాతృత్వం కంటే మా సినిమాకు మంచి ఆశీర్వాదం వస్తుందని నేను ఊహించలేకపోయాను... ఈ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించినందుకు మహేష్ బాబు గారికి ప్రత్యేక ధన్యవాదాలు. అతని స్టార్ హెూదా చాలా ప్రకాశవంతంగా వెలిగిపోతోంది.. ఈవెంట్ లో అతనే హైలెట్ అయ్యాడు. నన్ను అపురూపమైన టాలీవుడ్ ప్రపంచానికి పరిచయం చేసినందుకు మరియు నా మొట్టమొదటి తెలుగు సినిమాకి దర్శకత్వం వహించినందుకు దివంగత బాపు సాబ్‌కి ధన్యవాదాలు తెలుపుతున్నాను. హైదరాబాద్‌తో నా బంధం యానిమాల్ సినిమాతో మరింత ఎక్కువగా పెరుగుతుందని ఆశిస్తున్నాను.. అని అనిల్ కపూర్ తెలియజేశారు. ఇక అనిల్ కపూర్ అ విధంగా వివరణ ఇవ్వడంతో మహేష్ ఫాన్స్ కూడా అతని మాటలకు ఫిదా అవుతున్నారు. మీరు టాలీవుడ్ ఇండస్ట్రీలో కూడా మరిన్ని పాత్రలు చేయాలి అని పాజిటివ్గా రియాక్ట్ అవుతున్నారు. ఇక అనిల్ కపూర్ యానిమల్ సినిమాలో హీరో రణబీర్ కపూర్ కు తండ్రి పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. డిఫరెంట్ తండ్రీ కొడుకుల ఎమోషనల్ బాండింగ్ తో రాబోతున్న ఈ సినిమా తప్పకుండా బాక్సాఫీస్ వద్ద సాలిడ్ సక్సెస్ అందుకుంటుంది అని చిత్ర యూనిట్ నమ్ముతోంది.







Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038